# బల్దియాకు కేటాయింపులు ఎన్నో..?

**-ఒకవైపు అభివృద్ధి పనులు మరోవైపు అప్పులు**
**-రూ.5700కోట్ల ప్రతిపాదనలు పంపిన జిహెచ్ఎంసి**
**-హెచ్‌సిటికి 4వేలకోట్లు..అప్పులకు 1200కోట్లు**
**-ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్‌కు మరో రూ.500కోట్లు**
**-నేటి నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు**




**హైదరాబాద్, మార్చి 11,ప్రభాతవార్త:** రాష్ట్ర బడ్జెట్ పై జిహెచ్ఎంసి భారీగా ఆశలు పెట్టుకుంది. అభివృద్ధిని పరుగులు పెట్టించడంపాటు అప్పుల తీర్చడానికి సాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. అందుకు రాష్ట్ర బడ్జెట్ లో రూ.5,700 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేసింది. ప్రధానంగా హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్, ట్రాన్స్ ఫర్ మేటివ్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ (హెచ్‌సిటీ) పనుల కోసం రూ.4 వేల కోట్లు కావాలని కోరింది. అలాగే అప్పులు తీర్చడానికి క్రెడిట్ సర్వీసు కింద రూ.1200 కోట్లు కేటాయించాలని, అలాగే ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కి రూ.500 కోట్లు కేటాయించాలని కోరింది. గతేడాది రూ.3300 కోట్లు కేటాయించాలని కోరగా, అప్పట్లో ప్రభుత్వం రూ.2650 కోట్లను బడ్జెట్ లో కేటాయించింది. ఇందులో రూ.1326 కోట్లను విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు రూ.5,700 కోట్లు కావాలని కోరడంతో ఎన్ని నిధులు కేటాయిస్తుందన్నది తేలాల్సి ఉంది. జీహెచ్ఎంసీ అయితే ఈ సారి నిధులపై చాలా ఆశలు పెట్టుకుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడంతో ఇప్పటికి కూడా ఆర్థికంగా కోలుకోలేకపోతుంది. అలాగే ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టడం ఒకెత్తయితే వాటికోసం భూసేకరణ మరో ఎత్తు. ప్రభుత్వం కేటాయించిన రూ.7032కోట్లల్లో భూసేకరణ కోసమే అధిక నిధుల అవుతాయని అధికారులు చెపుతున్నారు. భూసేకరణ పాత బకాయిలు రూ.500కోట్ల వరకు పెండింగ్ ఉన్నాయి. ఈ భారాన్ని ప్రభుత్వమే భరిస్తే బల్దియాకు ఉపశమనంగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.

**కీలకంగా హెచ్‌సిటీ పనులు..**

నగరంలో చేపట్టే పనుల్లో హెచ్‌సిటీ పనులే ఎంతో కీలకం మారాయి. హెచ్‌సిటి ద్వారా రూ 7,032 కోట్లతో 25 పనులలో ప్లై ఓవర్లు, అండర్‌పాస్‌లు, ఆర్‌ఓబీల నిర్మాణాలను బల్దియా చేపట్టింది. వీటితో పాటు రోడ్డు విస్తరణలకు సంబంధించి మరో 13 పనులు చేపట్టనుంది. ఇందులో ప్రధానంగా కేబీఆర్ పార్కు చుట్టూ ప్లై ఓవర్లు, అండర్ పాస్‌లను రెండు ప్యాకేజీల కింద చేపట్టనున్నారు. వీటికి టెండర్లు కూడా పిలిచారు. రూ.580 కోట్ల అంచనా వ్యయంతో కేబీఆర్ పార్కు ఎంట్రెన్స్ జంక్షన్, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ జంక్షన్, ముగ్ధా జంక్షన్ రెండు స్టీల్ బ్రిడ్జిలు, మూడు అండర్ పాస్‌లను నిర్మించనున్నారు. ఈపనులన్నీ మొదటి ప్యాకేజీ కింద చేయనున్నారు. ఇక రూ.510 కోట్లతో సెకండ్ ప్యాకేజీ కింద పనులు చేయనున్నారు. రోడ్డు నెంబర్ 45 జంక్షన్, ఫిల్మ్ నగర్ జంక్షన్, మహారాజా అగ్రసేన్ జంక్షన్, క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్లలో నాలుగు స్టీల్ బ్రిడ్జిలు, నాలుగు అండర్ పాస్‌లను నిర్మించనున్నారు. వీటిలో సగం నిధులు స్ట్రక్చర్ నిర్మాణానికి అయితే మరో సగం భూసేకరణకే కేటాయించాల్సి వస్తుందని అధికారులు చెపుతున్నారు.

**నాలాల అభివృద్ధికి..**

హెచ్‌సిటీ పనుల్లో భాగంగానే నాలాల అభివృద్ధి చేయాలని జిహెచ్ఎంసి నిర్ణయించంది. అందుకు ప్రత్యేకంగా మాస్టర్ ప్లాన్ కూడా రూపొందించాలని కమిషనర్ ఇలంబర్తి ఇప్పటికే అధిఆకారులను ఆదేశించిచారు. అధికారులు అందించే మాస్టర్ ప్లాన్ ఆధారంగానే పనులు చేయనున్నట్టనున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం స్టాటజిక్ నాలా డెవలప్ మెంట్ ప్లాన్(ఎస్ఎన్డీపీ) మొదటి దశలో 37 నాలాల పనులు చేపట్టింది. ఇందులో నాలుగు పనులు మినహా అన్ని పూర్తయ్యాయి. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత హెచ్‌సిటీ లోనే ఈ పనులు చేయాలని నిర్ణయించింది. రెండో దశలో రూ.5,135 కోట్లతో సిటీతోపాటు శివారు మున్సిపాలిటీల్లో 415 పనులు చేపట్టాలని నిర్ణయించారు. గ్రేటర్ పరిధిలో ఇప్పటికే కొన్ని పనులకి సంబంధించి టెండర్లు కూడా పూర్తయ్యాయి.

**రూ.5,880 కోట్ల అప్పులు..**

ఒకప్పుడు నిధులతో బల్దియా ఖజానా కలకల ఆడింది. కానీ ప్రస్తుతం అప్పుల కుప్పగా మారింది. జీహెచ్ఎంసీ 2016 నుంచి 2023 వరకు వివిధ పనుల కోసం రూ.6,880 కోట్ల అప్పులు చేసింది. వీటిలో బాండ్లు, బ్యాంక్ టర్మ్ లోన్లు ఉన్నాయి.

**స్టాటజిక్ రోడ్ డెవలప్ మెంట్**

ప్రొగ్రాం(ఎస్ఆర్‌డీపీ) కొరకు రూ.4,250 కోట్లు అప్పు చేయగా, ఇందులో బాండ్ల ద్వారా 495 కోట్లు సేకరించగా, రూ.200 కోట్లు 8.90 శాతం, 195 కోట్లు 9.38శాతం, రూ.100 కోట్లు 10.23 శాతం వడ్డీకి తీసుకుంది. రూ.2500 కోట్లను 8.65 శాతం వడ్డీకి రూపీటర్న్‌లోన్ తీసుకోగా, మరోసారి రూ.505 కోట్లను 7.75 శాతం వడ్డీకి రూపీ టర్మ్ లోన్ తీసుకుంది. వీటితో పాటు మరో రూ.750 కోట్లను ఇటీవల సేకరించింది.

**కాంప్రెన్సివ్ రోడ్ మెయింటెనెన్స్**

ప్రొగ్రాం(సీఆర్ఎంపీ) కోసం 7.20 శాతం వడ్డీతో రూ.1460 కోట్లు తీసుకుంది. ఎస్ఎన్డీపీ కోసం రూ.680 కోట్లు 7.20 శాతం వడ్డీతో తీసుకుంది. అలాగే జేఎన్ఎన్‌యూఆర్ఎం ఇండ్లకోసం రూ. 140 కోట్ల హడ్కో నుంచి సేకరించింది. ఇందులో రూ.100 కోట్లను 8.90 శాతం వడ్డీతో తీసుకోగా, రూ.40 కోట్లను 9.90 శాతం వడ్డీతో తీసుకుంది. వీటితో పాటు కాంట్రాక్టర్ల బిల్లుల చెల్లింపుల కోసం ట్రేడ్స్ ద్వారా రూ.350 కోట్ల అప్పు చేసింది. రూ.6,880 కోట్లలో వెయ్యికోట్లను గతేడాది నుంచి బల్దియా తిరిగి చెల్లించింది. దీంతో ప్రస్తుతం రూ.5,880 కోట్ల అప్పులున్నాయి.



# హైదరాబాద్ వార్త

# విశ్వనగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతాం

**-మంత్రి శ్రీధర్‌బాబు**
**-ఈస్ట్ వైపు మరో రెండు ఐటి కారిడార్లు**
**- త్వరలో సిఎం రేవంత్ రెడ్డి పర్యటన**



రామంతాపూర్‌లో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మేయర్ విజయలక్ష్మి, శ్రీలత, కార్పొరేటర్లు ఎం.రజితరెడ్డి,

**ఉప్పల్, మార్చి 11 ప్రభాతవార్త :** హైదరాబాద్ నగరానికి విశ్వనగరంగా తీర్చిదిద్దుతున్నామని, గత పాలకులు నగరాన్ని పట్టించుకోకపోవడం వల్లే అభివృద్ధి వెనుకబడి పోయిందని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఉప్పల్ సర్కిల్ పరిధిలోని ఉప్పల్, రామంతాపూర్ డివిజన్‌లో రూ.42 కోట్ల వ్యయంతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను చీఫ్‌విప్ డా. పట్నం మహేందర్‌రెడ్డి, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, డిప్యూటి మేయర్ శ్రీలతరెడ్డి, కార్పొరేటర్లు మందముల రజితరెడ్డి, బండారు శ్రీవాణి, కాంగ్రెస్ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి తదితరులతో కలిసి ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి డి.శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రమంతా అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేసి ఎన్ని నిధులైనా అందిస్తామన్నారు. గత పాలకులు నగరాన్ని పట్టించుకోకపోవడం వల్ల కాలుష్య నివారణ, స్వచ్ఛమైన గాలి కరువైందని, అందుకే ప్రభుత్వం మూసీ ప్రక్షాళన కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. పేదరిక నిర్మూలన కోసం ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందించేందుకు, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. ఉప్పల్, ఘట్‌కేసర్‌లలో మరో రెండు ఐటి కారిడార్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసుకుని యువతకు సాంకేతిక శిక్షణ ఇచ్చి రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి ముడి వేస్తున్నామన్నారు. వచ్చే వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూస్తున్నామని, గోదావరి, కృష్ణా జలాలతో రిజర్వాయర్లను ఏర్పాటు చేసి దాహార్తిని తీరుస్తున్నామన్నారు. పిడిఆర్ ఇంకా ప్రారంభం కాలేదని, అవినీతి బయటపడుతుందనే కేటిఆర్ విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. నిధుల కొరత ఉన్న గ్రేటర్ అభివృద్ధి పనులు చేపడుతున్నామని, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతిపక్షాలు నిర్మాణాత్మకమైన సూచనలు ఇవ్వాలని సూచించారు. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు త్వరలోనే పూర్తి చేస్తామని, 110 కోట్ల వ్యయంతో సూపర్ సక్కర్ మిషన్ పనులు సిఎం ప్రారంభిస్తారని తెలిపారు. ఆయన పేర్కొన్నారు. డా.పట్నం మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో మంత్రిగా ఉన్న సమయంలో ఉప్పల్ అభివృద్ధికి కోట్లాది నిధులు ఇచ్చినట్లు తెలిపారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ భగాయత్‌ను జిహెచ్ఎంసి స్వాధీనం చేసుకోవాలని, అనేక అక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. శ్రీధర్‌బాబుతో తనకు ఎంతో పరిచయం ఉందని, నియోజకవర్గం అభివృద్ధికి మరిన్ని నిధులు ఇవ్వాలని సూచించారు. కార్పొరేటర్ ఎం.రజితరెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా ఉప్పల్ నియోజకవర్గానికి సిఎం రేవంత్‌రెడ్డి నిధులు ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నేతలు పోటాపోటీగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బన్నాల గీత, బొంతు శ్రీదేవి, జిల్లా కలెక్టర్ పి.గౌతమ్, జోనల్ కమిషనర్ హేమంత్ పాటిల్, జలమండలి జిఎం సంతోష్‌కుమార్, డిసి అంజనేయులు, తహసీల్దార్ వాణిరెడ్డి, వివిధ శాఖలఅధికారులు, పలువురు నేతలు పాల్గొన్నారు.

# ఎస్ఎన్‌డిపి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**-అధికారులకు జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి ఆదేశం**



దుర్గం చెరువు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ ఇలంబర్తి, జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి తదితరులు

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** దుర్గం చెరువు వద్ద చేపట్టిన స్ట్రామ్ వాటర్ డ్రెయిన్, ఎస్.ఎన్.డి.పి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులతో కలిసి దుర్గం చెరువు పరిసరాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెరువు నిర్వహణ, వరద నీరు, మురుగు నీరు సమస్యలను సమీక్షించారు. స్థానిక నివాసితులు, వాకర్ల నుండి అభిప్రాయాలను సేకరించారు. వరద నీరు, మురుగు నీటి ప్రస్తుత పరిస్థితిని ఎస్. డబ్ల్యూ.డి కన్సల్టెంట్, హెచ్.ఎం.డబ్ల్యు, ఎస్.ఎస్.బి ద్వారా సమగ్రంగా పరిశీలించిన తర్వాత మురుగునీటి లైన్ల నిర్మాణాన్ని చేపట్టాలని లేక్స్ అడిషనల్ కమిషనర్‌కు సూచించారు. హైటెన్షన్ కేబుల్ లైన్స్ వద్ద తగిన జాగ్రత్తలు తీసుకున్న తర్వాత ఎస్.ఎన్.డి.పి పనులను కొనసాగించాలని సి.ఇని ఆదేశించారు. ట్రాఫిక్, అనుబంధ విభాగాలతో సమన్వయం చేసుకొని పనులు పూర్తి చేయాలని శేరిలింగంపల్లి జోన్ కమిషనర్‌కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లేక్స్ అడిషనల్ కమిషనర్ శివకుమార్ నాయుడు, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, ఎస్.ఎన్.డి.పి చీఫ్ ఇంజనీర్, ఎస్.ఇ మెయింటెనెన్స్ భాస్కర్ రెడ్డి, లేక్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సివరేజ్ బోర్డు డిప్యూటీ జనరల్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యం

**-అంతరాయాలు లేకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి**
**-టిజిఎస్‌పిడిసిఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ**



పవర్‌ట్రాన్స్ పార్మర్లు, ఫీడర్లను ప్రారంభిస్తున్న సిఎండీ ముషారఫ్ ఫారూఖీ

**హైదరాబాద్, మార్చి 11,ప్రభాతవార్త:** వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని విద్యుత్ అంతరాలు లేకుండా సిబ్బంది ఎప్పటికీ అప్రమత్తంగా ఉండాలని టిజిఎస్‌పిడిసిఎల్ సిండీ ముషారఫ్ ఫరూఖీ అన్నారు. ఈమేరకు మంగళవారం వేసవి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా సెంట్రల్ సర్కిల్ పరిధిలో చేపట్టిన పనులను సీఎండీ సమీక్షించారు. గతంలో హైదరాబాద్ సెంట్రల్ సర్కిల్ పరిధిలో పెరుగుతున్న డిమాండ్‌కు తగ్గట్టు చర్యలు చేపట్టకపోడం వల్ల గతేడాది వేసవి లో కొన్ని ప్రాంతాల్లో ఓవర్ లోడింగ్ సమస్యలు ఏర్పడ్డాయని గతానుభవాలను దృష్టిలో పెట్టుకుని సెంట్రల్ సర్కిల్ పరిధిలో 35 11 కేవీ ఫీడర్లను, 33/11 కేవీ సబ్ స్టేషనల్లో 7 పిటిఆర్‌లు, 149 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయడడం జరిగిందన్నారు. ఈసందర్భంగా గోల్కొండ 33/11 కేవీ సబ్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన రెండు 12.5 ఎంవిఏ పవర్ ట్రాన్స్ ఫార్మర్లను, డైమండ్ హిల్స్ 11 కేవీ ఫీడర్, సయ్యద్ అక్తర్ ఫీడర్‌లను ప్రారంభించారు. వీటి ఏర్పాట్ల వల్ల సూర్య నగర్, డైమండ్ హిల్స్, ఉస్మానియా యూనివర్సిటీ కాలనీ, ఎండీ లైన్స్, 7 టూంబ్స్, ఏప కాలనీ, గుల్షన్ కాలనీ, అక్బర్ పుర, ప్రైడ్ ఇండియా, ఆదిత్య కాలనీ, కౌసర్ కాలనీల పరిధిలోని 35 వేల సర్వీస్ కనెక్షన్ల సరఫరా మెరుగవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఎన్. నర్సింహులు, మెట్రో జోన్ చీఫ్ ఇంజినీర్ చక్రపాణి, సూపెరింటెండింగ్ ఇంజినీర్లు వెంకన్న, కరుణాకర్ బాబు, డివిజనల్ ఇంజినీర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పిల్లల్ని చంపి దంపతుల ఆత్మహత్య

**-నలుగిరి మృతదేహాలు స్వగ్రామానికి తరలింపు**

**తార్నాక, మార్చి 11 ప్రభాతవార్త :** నగరంలో తీవ్ర కలకలం రేపిన భార్య, భర్తలు తమ ఇద్దరి పిల్లల్ని చంపిన దంపతుల ఆత్మహత్య ఘటనలో మృతుదేహాలను స్వగ్రామం కల్వకూర్తికి మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు తరలించారు. కల్వకుర్తికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి (44) కుటుంబం ఏడాది క్రితం హబ్సిగూడకు వచ్చింది. చంద్రశేఖరెడ్డి కొంతకాలం ప్రయివేటు కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేసి మానేశారు. ఆరు నెలలుగా ఉద్యోగానికి దూరమవడంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ క్రమంలోనే కుమారుడు విశ్వనాథ్ రెడ్డి(10)కి విషమిచ్చి, కుమార్తె శ్రీతరెడ్డి(15)కి దిండు తో గొంతు నులిమి హత్య చేసినట్లు ఆనవాళ్ల ఆధారంగా పోలీసులు అంచనాకు వచ్చారు. అనంతరం భార్య కవిత(35)తో కలిసి చంద్రశేఖర్ రెడ్డి ఉరేసుకొని బలవన్మరణం చెందినట్టు భావిస్తున్నారు. ఓయూ పోలీసులు అనుమానాస్పద మరణాలుగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనాస్థలంలో సూసైడ్ నోట్ స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. తమ చావుకి ఎవరూ కారణం కాదు.. వేరే మార్గం లేక ఆత్మహత్య చేసుకున్నందుకు క్షమించండి. కెరీర్ లోను, శారీరకంగా, మానసికంగా సమస్యలు ఎదుర్కొంటున్నా, మధుమేహం, నరాలు, కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నానని అని సూసైడ్ నోట్లో చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.

**విషాదం :** భార్యభర్తలు బలవన్మరణానికి పాల్పడి తాము చనిపోయే ముందు తమ ఇద్దరు పిల్లల్ని హతమార్చడం అందరిని షాక్ కు గురి చేసింది. ఈ విషాదకరమైన సంఘటన హబ్సిగూడ రవీంద్రనగర్‌లో చోటుచేసుకుంది. చంద్రశేఖర్ రెడ్డి ప్రైవేట్ కాలేజీలో లెక్చరర్‌గా జాబ్ చేస్తూ మానేశాడు. అయితే గత కొంతకాలంగా చంద్రశేఖరికి ఉద్యోగం లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నారు. ఈక్రమంలోనే సూసైడ్ చేసుకోవాలని చంద్రశేఖర్ అతని భార్య కవిత భావించారు. అందుకోసం గత కొన్నిరోజులుగా ప్లాన్ చేసినట్లుగా తెలుస్తోంది.

**పిల్లల్ని చంపి..తాము సూసైడ్ :** ఊహించని విధంగా చంద్రశేఖర్ రెడ్డి అతని భార్య కవిత ఇంట్లోని చెరో గదిలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ప్రాణాలు తీసుకున్నారు. వీళ్ల సూసైడ్ కంటే ముందు తమ ఇద్దరు పిల్లలు ఒక అబ్బాయి, అమ్మాయిని చంపేసిన తర్వాత వాళ్లు ప్రాణాలు తీసుకున్నట్లుగా పోలీసులు నిర్ధారించారు. పిల్లల్లో శ్రీతరెడ్డిని 15ఏళ్ల కూతుర్ని ఉరి వేసి చంపినట్లుగా తెలుస్తోంది. 10 సంవత్సరాల వయసున్న విశ్వాన్ రెడ్డికి విషమిచ్చి చంపినట్లుగా పోలీసుల దర్యాప్తులో తేలింది.

# వసతిగృహం ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపండి

**-అధికారులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశం**
**-కాచిగూడలో ప్రత్యేక వసతిగృహం, బాలికల సదనం పరిశీలన**



బాలికల సదనంలో భోజనం పరిశీలిస్తున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**హైదరాబాద్, మార్చి 11,ప్రభాతవార్త:** జిల్లాలోని మానసిక పిల్లల కోసం వసతి గృహం ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కాచిగూడ లోని ప్రభుత్వ బాలికల ప్రత్యేక గృహ, బాలికల సదనంను జిల్లా కలెక్టర్ సందర్శించి ప్రత్యేక అవసరాల ఉన్న మానసిక పిల్లల వసతి గృహం కోసం భవనాన్ని పరిశీలించారు. ప్రత్యేక గృహంలో ప్రత్యేక అవసరాలు, పిల్లల కోసం క్రీడా మైదానం, అనంతరం కిచెన్ రూమ్, డైనింగ్ రూమ్, కళావేదిక, న్యూట్రిషన్ గార్డెన్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ అంశాలకు సంబంధించిన కేసుల్లో ఉన్నటువంటి పిల్లలు మనోధైర్యంతో ఉండేలా కౌన్సిలింగ్ ఇస్తూ అండగా ఉండాలని అన్నారు. బాలికల ప్రత్యేక గృహం, సదనంలో పిల్లల సంఖ్యను, ఆరోగ్య సంరక్షణకై చేపడుతున్న చర్యలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పాత భవనం తో పాటు పరిసర ప్రాంతాలను పరిశీలించి పరిసరాలు ఎప్పడికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. న్యూ ట్రిషన్ గార్డెన్ ను సందర్శించి మరింత అభివృద్ధి చేయాలని స్వచ్ఛమైని కూరగాయలు పండించాలన్నారు. అలాగే పిల్లల క్రీడా కోర్ట్‌ను పరిశీలించి క్రీడాలలో పాల్గొనేలా చూడాలని సూచించారు. రాష్ట్రం మొత్తంలో హైదరాబాద్‌లో మాత్రమే బాలికల కోసం ప్రత్యేక గృహం, సదనం ఒక్కటే ఉన్నందున పిల్లల సంఖ్య ఎక్కువగా రావడంతో అదిశగా వసతులు కల్పించాలని అలాగే ఇక్కడికి వచ్చే పిల్లలకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు అందించాలని సూచించారు. వారు మనోధైర్యం కోల్పోకుండా ప్రత్యేక కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు. అలాగే వసతి గృహంలో మగ్గం ద్వారా నేస్తున్న బెడ్ షీట్స్, టవల్స్‌ను కలెక్టర్ పరిశీలించి మార్కెటింగ్ సదుపాయాన్ని కల్పించాలని సూచించారు. అలాగే సిబ్బంది చాలా బాగా పని చేస్తున్నారని అభినందించారు ఈ కార్యక్రమంలో ఏ. డి రాజేంద్రర్, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ అమూల్య, తహసీల్దార్ సంధ్యారాణి, కౌన్సిలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# సరూర్ నగర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సిపి సుధీర్ బాబు

**-రికార్డుల పరిశీలన**




రికార్డులను పరిశీలిస్తున్న సిపి సుధీర్ బాబు

**హుడా కాంప్లెక్, 11 మార్చి, ప్రభాతవార్త:** శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ శ్రీ సుధీర్ బాబు ఐపిఎస్ మంగళవారం సరూర్నగర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమంలో స్వయంగా పాల్గొని స్థానిక ప్రజలతో మమేకమై వారి స్పందనను తెలుసుకున్నారు. స్టేషన్ రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన సూచించారు.

# లింగ అసమానతలు తొలగిపోవాలి

**- దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్**




కార్యక్రమంలో ప్రసంగిస్తున్న దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్

**కంటోన్మెంట్, మార్చి 11 ప్రభాతవార్త:** మహిళలు జీవింతలో అన్ని అంశాలలో తమ సత్తాను నిరూపించుకున్నప్పటికీ లింగ అసమానత ఇంకా కొనసాగుతూనే ఉండడం దురదృష్టకరమని దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సికింద్రాబాద్‌లోని రైల్ నిలయం ఆడిటోరియంలో మంగళవారం ఎస్సీఆర్ మద్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన రైల్వే జీఎం ఏ.కే. జైన్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మాట్లాడుతూ మహిళా సాధికారత, సమాజంలో లింగ వివక్ష నిర్మూలన అవశ్యకతను వివరించారు. విద్యతోనే మహిళలు అన్ని విధాలుగా అభ్యున్నతి సాధిస్తారని పేర్కొన్నారు. అనేక కుటుంబాలలో చదువు విషయంలో కొడుకు, కూతురుని సమానంగా చూడడం లేదని పేర్కొన్నారు. సమాజం అభివృద్ధి చెందాలంటే బాలికలకు విద్యను తప్పనిసరిగా అందించాలన్నారు. అనంతరం, ప్రపంచంలో అత్యధిక శాతం మహిళలు ఎదుర్కొంటున్న గర్భాశయ కేన్సర్పై డాక్టర్ మెహెర్ లత పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. నివారణకై తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైల్వే జీఎంతో పాటు హాజరైన ప్రముఖులను మద్దూర్ యూనియన్ నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీసీపీఓ సిద్ధార్థ్ కటి, చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ కె. పద్మజ, డాక్టర్ నిర్మలా రాజారాం, చీఫ్ సెక్యూరిటీ కమీషనర్ అరోమా సింగ్ మెహెర్ లత, మజ్దూర్ యూనియన్ జోనల్ ప్రధాన కార్యదర్శి శంకర్రావు, అధ్యక్షుడు శ్రీనివాస్, సరోజిని రెడ్డి, అర్చన రావు, కేఎస్ఎన్. జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# జీడిమెట్ల పారిశ్రామికవాడలో అగ్నిప్రమాదం

**-ప్లాస్టిక్‌బాగులతోపాటు టాటాఎసి వాహనం బుగ్గిపాలు**



**కుత్బుల్లాపూర్, మార్చి11 ప్రభాతవార్త** జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని ఓ ప్లాస్టిక్ బ్యాగుల తయారీకేంద్రంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అగ్నిప్రమాదంలో ప్లాస్టిక్‌బ్యాగుల తయారీ మెటీరియల్‌తో పాటు వాటిని సరఫరా చేసే టాటాఎసి డిసిఎంకూడా అగ్నికి ఆహుతైంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం జీడిమెట్ల సుభాష్‌నగర్‌కు చెందిన కంపెనీలో మంగళవారం మధ్యాహ్నం కంపెనీ ముందు నిలువ వుంచిన కూరగాయలను నింపే ప్లాస్టిక్ కంపెనీ బాక్సుల తయారీ కేంద్రంలో కంపెనీ ముందు నిలువ వుంచిన బాక్సులకు ఒక్కసారిగా నిప్పుఅంటుకుంది . దీనితో పెద్దఎత్తున మంటలు ఎగిసి పడటంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని జీడిమెట్ల అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించటంతో వారు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పారు. ఒక్కసారిగా దట్టమైన మంటలు, పొగలు జీడిమెట్ల పారిశ్రామికవాడతోపాటు సుభాష్‌నగర్‌వరకు విస్తరించడంతో ప్రజలు, కార్మికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. సుభాష్‌నగర్ చుట్టుపక్కల నివాస ప్రాంతాలవారు ఉలిక్కిపడి మంటల తీవ్రతపై ఆందోళన చెందారు. జీడిమెట్ల అగ్నిమాప కకేంద్రానికి చెందిన రెండు ఫైర్‌ఇంజన్లు హోరాహోరీగా యత్నించి మంటలను రెండుగంటల లోపు అదుపులోకి తెచ్చాయి. కంపెనీ నిర్వాహకులు ఎవరూ స్థానికంగా లేకపోవడంతో ఆస్థినష్టాన్ని అంచనావేయలేకపోయారు. ప్రమాదం జరిగిన సమయంలో కంపెనీ కార్మికులు ప్రమాదాన్ని గుర్తించి పారిపోవడంతో ప్రాణహాని తప్పిందని కార్మికులు తెలిపారు. ఈమేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాపు చేస్తున్నారు.

## నారాయణ పాఠశాలలో అద్భుతంగా అకడమిక్ ఫీస్ట్


అకడమిక్ ఫీస్ట్‌లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

**పేట్ బషీరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త**

నారాయణ పాఠశాలలో సికింద్రాబాద్ జోన్ పురుషోత్తమ్ రెడ్డి ఆధ్వర్యంలో సుచిత్ర బ్రాంచ్ ప్రిన్సిపాల్ హేమలత అత్యద్భుతంగా మంగళవారం అకడమిక్ ఫేర్ నిర్వహించారు. విద్యార్థులతో ఉన్న ప్రతిభనైపుణ్యాన్ని వెలికితీసే దిశగా అకడమిక్ ఫేర్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ హేమలత మాట్లాడుతూ అకడమిక్ ఫేర్‌లో విద్యార్థులు మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అయినా రామ మందిరం, జానపద కళలు, సైన్స్ లైవ్ ప్రాజెక్టులు, సుప్రీంకోర్టు వంటి 168 ప్రాజెక్టులు చూపరులను ఆకర్షించాయని తెలిపారు. సుచిత్ర నారాయణ పాఠశాలలో అద్భుతంగా నిర్వహించిన ఈ ప్రదర్శనకు విద్యార్థుల తల్లిదండ్రులు,పాఠశాల కో ఆర్డినేటర్స్ కిరణ్, దీప్తి, అంబికా, పాఠశాల డీన్ సాయి ప్రకాష్, వైస్ ప్రిన్సిపాల్ ప్రతిభ,యశోద,ఎ.ం చంద్రశేఖర్,పి.ఇ.టి శేఖర్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## విద్యార్థులు పరిశోధనాత్మకను పుణికిపుచ్చుకోవాలి

**కుత్బుల్లాపూర్, మార్చి 11 ప్రభాతవార్త**

విద్యా విజ్ఞాన రంగాలలో దేశం అగ్రగామిగా ఉండాలంటే విద్యార్థులు పరిశోధనాత్మకను పుణికిపుచ్చుకోవాలని త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ సుబ్బారావు సూచాంచారు. చింతల్ త్రివేణి కిడ్స్ స్కూల్‌లో సైన్స్ ఫెయిర్ 'అస్క్ మై ప్రాజెక్ట్' ప్రాజెక్టును ఆయన త్రివేణి సంస్థల విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయుతలో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రానున్న భావిభారత భవిష్యత్ శాస్త్ర, సాంకేతిక రంగాల పరిశోధనలపైనే ఉంటుందన్నారు. కిడ్స్ ప్రిన్సిపల్ నళిని మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రాజెక్టులతో ఉత్సాహంగా పాల్గొనటం ద్వారా వారితో దాగివున్న నైపుణ్యత వెలికితీస్తారని తెలిపారు. బాల్యం నుండే విద్యార్థుల మానసిక, శారీరక స్థితిగతులకు అనుగుణంగా పరిశోధనాత్మకతను నాటాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు తమ పిల్లల ఎదుగుదలపై నిర్దుష్ట అవగాహణకు రావడంద్వారా విద్యార్థుల్లో పరిశోధనాత్మక అభివృద్ది చేసేఅవకాశాలు మెండుగా వుంటాయన్నారు. క్రీడలతో పాటు పరిశోధనాత్మకతకు ఎంత ప్రాముఖ్యత ఇస్తామో అంతస్థాయిలో సాంకేతిక పెంపొందించుకునే అవకాశం వుంటుందన్నారు. ఈ సందర్భంగా త్రివేణీ విద్యాసంస్థల హైస్కూల్ ప్రిన్సిపల్ శివకీర్తన, జోనల్ అధికారి వెంకటరావు తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## ప్రజా అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### -కూన శ్రీశైలం గౌడ్


కూన శ్రీశైలం గౌడ్‌ను కలిసిన నియోజకవర్గ ప్రజలు

**పేట్ బషీరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త**

ప్రజా అభివృద్ధి సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజల స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు ఆహ్వానాలు, వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఎల్లవేళలా ప్రజల సంక్షేమం కోసం, నియోజకవర్గం అభివృద్ధి కోసం తోడ్పడుతానన్నారు. ప్రజల స్థానిక సమస్యలు పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల కోసం శ్రమించినటువంటి వ్యక్తి రామ్ రాజయ్య


కార్మిక నేత రామ్ రాజయ్య చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న బిఎన్ఆర్‌కే రాష్ట్ర అధ్యక్షులు కామల్ల ఐలన్న

**చిక్కడపల్లి, మార్చి 11 ప్రభాతవార్త:** భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కార్మిక నేత రామ్ రాజయ్య సంస్మరణ సభ మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. రాజయ్య చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం బిఎన్ఆర్‌కే రాష్ట్ర అధ్యక్షులు కామల్ల ఐలన్న మాట్లాడుతూ మంచిర్యాల పట్టణంలోని కార్మికుల కోసం నిరంతరం శ్రమించినటువంటి వ్యక్తి రామరాజు అని ఆయన అన్నారు. ఈ సభలో రాష్ట్ర నాయకులు కోటంరాజు, ఉప్పు తాటికొండ, మధు వేములకొండ, సంపత్ పిల్లి, హరిచంద్ర పడాల, రామన్న వాతల, యాదగిరి సిలివేరి, రాజేందర్, పేపర్ శ్రీనివాస్, వెంకటరమణ, ఈశ్వర చారి, సూర వెంకటయ్య, అంజయ్య, అనిల్ పాల్గొనగా కళాకారుడు స్వామి పాటలు ఆకట్టుకున్నాయి.

## లలిత్ తులసిరామ్‌ని కలిసిన జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ



**అత్తాపూర్ మార్చి11,ప్రభాతవార్త :**

రాజేంద్రనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు లలిత్ తులసిరామ్‌ని నూతనంగా రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు,ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు ఎడ్లకాడి సూర్యం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఆయనని కలిసిన వారిలో వ్యవస్థాపక అధ్యక్షులు పోయిల జీవన్ దాస్,ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, కోశాధికారి మంగలారం శ్రీనివాస్,పంబాల రాజు,గొడుగు సంజీవ,ఎడ్లకాడి చంద్రశేఖర్,బర్ల సుమన్,కవ్వగూడెం గౌతమ్, తదితరులు ఉన్నారు.

# ఆలయంలో చోరీ కేసును ఛేదించిన పోలీసులు

**-జీడిమెట్ల డిటెక్టివ్ సర్కిల్ఇన్‌స్పెక్టర్ కనకయ్యకు డిసిపి అభినందన**

**-గంజా,మత్తుపదార్థాల మత్తులో ఇద్దరు దుండగుల ఘాతకం**

**-హిందు సంఘాల ఆందోళనలతో గాంధీనగర్‌లో ఉద్రిక్తత**


సమావేశంలో మాట్లాడుతున్న బాలానగర్ డిప్యూటీ పోలీసు కమిషనర్ సురేష్‌కుమార్, బాలానగర్ ఎసిపి హానుమంతరావు, సర్కిల్ఇన్‌స్పెక్టర్లు కనకయ్య, గడ్డం మల్లేశ్

**కుత్బుల్లాపూర్, మార్చి 11 ప్రభాతవార్త**

ఇద్దరు దుండగులు తాగిన మత్తులో చేసిన దురాఘతం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. సిసి కెమెరాల సహకారంతో సుమారు 10 టీమ్‌లుగా ఏర్పడి చోరీకిపాల్పడిన నిందితులను కేవలం 12 గంటలలోపే అదపులోకి తీసుకుని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. బాలానగర్ డిప్యూటీ పోలీసు కమిషనర్ సురేశ్ కుమార్ తెలిపిన ప్రకారం జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని గాంధీనగర్ పారిశ్రామికవాడలో గల శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఇద్దరు గుర్తుతెలియని నిందితులు ఆదివారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో ఆలయంలో చెప్పులతో ప్రవేశించి శివలింగంపై కాల్లుమోపి శఠగోపం, నాగపడిగ, విగ్రహం, కలశాలను దొంగిలించి పారిపోయారు. ఆలయ నిర్వాహకుల ఫిర్యాదు మేరకు సిసి కెమెరాలద్వారా నిందితులను గుర్తించిన పోలీసులు వారినిపట్టుకునేందుకు మొత్తం 10టీములుగా ఏర్పడి గాలింపుచేపట్టారు.దీనితో వారిని కేవలం 12గంటల వ్యవధి లోనే అదుపులోకి తీసుకునేందుకు జీడిమెట్ల డిటెక్ట్యూ సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ కనకయ్యతోపాటు ఎస్‌ఓటి బృందం చేసిన ప్రయత్నాలు ఫలించాయి.నిందితులను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో జీడిమెట్ల డిటెక్ట్యూ సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ కనకయ్యతో పాటు ఇందులో భాగస్వాములైన స్పెషల్ ఆపరేషన్ టీమ్,టిసిఎస్ ఇన్‌స్పెక్టర్ రాజు, జీడిమెట్ల పోలీసు బృందాలను బాలానగర్ డిప్యూటీ పోలీసు కమిషనర్ సురేశ్‌కుమార్ అభినందించారు. సమావేశంలో బాలానగర్ సహాయ పోలీసు కమిషనర్ హానుమంతరావు, జీడిమెట్ల సర్కిల్‌న్స్పెక్టర్ గడ్డం మల్లేశ్, జీడిమెట్ల డిటెక్ట్యూ సర్కిల్‌న్స్పెక్టర్ కనకయ్య, డిసిఎస్ ఇన్‌స్పెక్టర్ రాజు,ఎస్‌ఓటి పోలీసు విభాగం అధికారులు, పాల్గొన్నారు.

**గాంధీనగర్‌లో హిందూసంఘాల ఆందోళనతో తీవ్ర ఉద్రిక్తత**

గాంధీనగర్‌లోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ఘటన తెలుసుకున్న హిందూ సంఘాలు యువకులు పెద్దఎత్తున గాంధీనగర్‌కు చేరుకుని ఆందోళన నిర్వహించడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి చోటుచేసుకుంది. వివిధ సంఘాల నేతలు, భారతీయ జనతాపార్టీ నేతలు ఆందోళనలో పాల్గొని పెద్దఎత్తున నినాదాలు చేయడంతో ఒక్కసారిగా పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పోలీసులు భారీఎత్తున సంఘటన స్థలంలో మోహరించి ఆందోళనకారులను ఎప్పటికప్పుడు వాహనాలతో తరలించారు. శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయ చోరీ, శివలింగంపై కాళ్లమోపి అవమారించిన తమదురంహాంకార శక్తులపట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని డిమాండ్‌చేశారు. చింతల్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ రాజా సదానంద్ మాట్లాడుతూ జీడిమెట్ల పోలీసులు సకాలంలో స్పందించి దోపిడికి పాల్పడిన వారిని 12 గంటలలోపే అదుపులోకి తీసుకోవడం అభినందనీయమన్నారు. అయితే శివలింగంపై చెప్పులతో కాళ్లమోపి అవమానించిన నిందితలకు కఠినశిక్షపడేవిధంగా తగుసెక్షన్లపై కేసులు నమోదు చేయాలని డిమాండ్‌చేశారు. భారతీయ జనతా పార్టీ ఒబిసి మోర్చా రాష్ట్ర ప్రధానకార్యదర్శి నందనం దివాకర్, ఎం.ఎస్. శ్రీనివాస్(వాసు), వడ్డేపల్లి రాజశ్వర్‌రావు, కొట్టే రాజా సదానంద్, రంగా శ్రీనివాస్‌గౌడ్, సత్యానారాయణ, పులి బలరాం, నల్ల జైశంకర్‌గౌడ్, గరిగె శేఖర్, హనుమాన్ జీ, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు ఆకుల సతీష్, తదితరులను జీడిమెట్లపోలీసులు అరెస్టుచేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

# గ్రూప్1లో అక్రమాలు జరిగాయి.. సమగ్ర విచారణ జరిపించండి

**-బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్‌గౌడ్**


ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న నరేందర్‌గౌడ్ తదితరులు

**హైదరాబాద్, మార్చి 11,ప్రభాతవార్త:**

గ్రూప్1లో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించడంతోపాటు అభ్యర్థులకు న్యాయం చేయాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గ్రూప్ 1 నిర్వహణలో జరిగిన తప్పిదాల వల్ల బడుగు బలహీన వర్గాలకు చెందిన అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అక్రమాల వెనుక ముఖ్యమంత్రి కుటుంబీకుల హస్తం ఉందన్న అనుమానాలు ఉన్నాయని అన్నారు. ఓకోచింగ్ సెంటర్ నిర్వాహకుడు ఈ తతంగాన్ని నడిపినట్లు అనుమానాలు ఉన్నాయని అతన్ని అదుపులోకీ తీసుకొని విచారణ జరిపించాలన్నారు. ప్రజాపాలన అందిస్తామని గద్దెనెక్కిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాలకు తీరని అన్యాయం చేస్తున్నారని సీఎంకు చిత్తశుద్ధి ఉంటే వాల్యుయేషన్ నిర్వహించి అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రూప్1 మొదటి వంద ర్యాంకర్ల వివరాలను పబ్లిక్ డొమైన్‌లో పెట్టాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పాలడుగు శ్రీనివాస్,నగిరి ప్రవీణ్ కుమార్, ఎర్ర శ్రీహరి గౌడ్ ,భిక్షపతి గౌడ్ , దాసరి మూర్తి, అన్నగౌడ్ నారా గౌడ్ , ఉప్పునూరి రాజా గౌడ్ ,పవర్ కపిల్ పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పికిల్ బాల్ ఆటను ప్రోత్సహిస్తాం

**-హైదరాబాద్ పికిల్ బాల్ సంఘం అధ్యక్షుడు దుద్దిళ్ల శ్రీనివాస్ బాబు**


పికిల్‌బాల్ కోర్టును ప్రారంభిస్తున్న దుద్దిళ్ల శ్రీనివాస్‌బాబు, నమిరన్, సత్యదీప్ తదితరులు

**హైదరాబాద్,మార్చి 11,ప్రభాతవార్త:**

ప్రపంచ వ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న పికిల్ బాల్ క్రీడను తెలంగాణ వ్యాప్తంగా అందరికీ చేరువ చేసి ఆటను ప్రోత్సహిస్తామని హైదరాబాద్ పికిల్ బాల్ సంఘం అధ్యక్షుడు దుద్దిళ్ల శ్రీనివాస్ బాబు అన్నారు. ఈ ఆటలో ప్రతిభావంతులను గుర్తించి వాళ్ల అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా కృషి చేస్తామని చెప్పారు. సోమవారం కొండాపూర్ బొటానికల్ గార్డెన్ సమీపంలో పాడిల్ వెవ్ అనే సంస్థకు చెందిన పికిల్ బాల్, బాక్స్ క్రికెట్, సాకర్ కోర్టులను శ్రీనివాస్ బాబు ప్రారంభించారు. అమెరికా లాంటి దేశాల్లో ఎంతో ప్రాచుర్యం పొందిన పికిల్ బాల్ క్రీడను హైదరాబాద్ వాసులకు చేరువ చేసేలా కోర్టులు ఏర్పాటు చేసిన నిర్వాహకులు సుమిరన్, సత్యదీప్‌ను అభినందించారు. ఈ ఆటకు రాష్ట్రం అంతటా గుర్తింపు తెచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని శ్రీనివాస్‌బాబు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించి పికిల్ బాల్ రాకెట్‌ను బహూకరించారు. ఈకార్యక్రమంలో హైదరాబాద్ పికిల్ బాల్ సంఘం కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి శ్రీధర్ ముదిరాజ్, సంయుక్త కార్యదర్శి అజయ్ కందుల పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనాల చోరీకి పాల్పడుతున్న యువకుడు, ఇద్దరు మైనర్ల అరెస్టు

**సైబరాబాద్ ప్రతినిధి, మార్చి 11 ప్రభాతవార్త :** ద్విచక్రవాహనాల చోరీలకు పాల్పడుతున్న ఓ యువకుడు, ఇద్దరు మైనర్లను మియాపూర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... నిజాంపేట్ పరిధిలోని బండారి లేఅవుట్‌లో నివాసం ఉండే హిమాన్షు(20), అదే కాలనీకి చెందిన ఇద్దరు మైనర్ బాలురు స్నేహితులు. వీరు జల్సాలకు అవసరమైన డబ్బు కోసం ద్విచ క్రవాహనాలు చోరీ చేయడం ప్రారంభించారు. ఇదే క్రమంలో మియాపూర్ పరిధిలోని మాధవనగర్‌లో ఈనెల 7వ తేదీన నర్సింహగౌడ్ అనే వ్యక్తి తన ఇంటి ముందు పార్క్ చేసిన రాయల్ ఎన్‌ఫీల్డ్ ద్విచక్రవాహనం చోరీ చేశారు. ఈ పిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న మియాపూర్ పోలీసులు సిసి కెమెరాల ఆధారంగా హిమాన్షును అదుపులోకి తీసుకొని విచారించగా, మరో ఇద్దరు మైనర్లతో కలిసి ద్విచక్రవాహనం చోరీ చేసినట్లు అంగీకరించాడు. విచారణలో గతంలో ఆర్‌సి పురం, కూకట్‌పల్లి, బాచుపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో సైతం వాహనాల చోరీకి పాల్పడినట్లు తెలిసింది.దీంతో ఇద్దరు మైనర్లను సైతం అదుపులోకి తీసుకున్న మియాపూర్ పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్టు చేసి కేసు నమోదు చేసుకొని రిమాండ్‌కు తరలించారు.వీరివద్ద నుంచి 6 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

# అంగూరు బాయ్‌పై 30 కేసులు నమోదు

**బేగంబజార్,మార్చి 11ప్రభాతవార్త:**

గంజాయి కేసుల్లో ఎన్నిమార్లు అరెస్ట్ చేసిన బెయిల్‌పై వచ్చి గంజాయి వ్యాపారం కొనసాగిస్తున్న అంగూర్ భాయ్‌పై పిడి యాక్టు నమోదు చేశారు.ప్రస్తుతం చంచల్గూడ జైల్‌లో ఉన్నఅంగూర్ భాయ్‌పై పిడి యాక్టు జి.ఓను అందించిన దూల్‌పేట ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ మధుబాబు జైల్ అధికారులకుజిఓ అందించారు. తెలంగాణలోని దూల్‌పేట్‌లో స్థిరపడి గంజాయి డాన్‌గా ఎదిగిన అంగూర్ బాయ్‌పై ఎక్సైజ్ శాఖసిఫారసు మేరకు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి (ఐఎఎస్), అంగూరుపై మంగళవారం పిడియాక్ట్‌ఆదేశాలను జారీ చేశారు.అంగూరు బాయ్‌తోపాటు కుటుంబసభ్యులు మొత్తంగా గంజాయి వ్యాపారంలో మునిగితేలిన ఈ కుటుంబంపై ఎన్నిమార్లు కేసులు పెట్టినా తిరగి బెయిల్‌పై వచ్చి గంజాయి వ్యాపారాన్ని కొనసాగిస్తూఉండడంతో ఇలాంటి క్రిమినల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.కమల్‌హాసన్‌రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు ఎక్సైజ్ అసిస్టెంట్ కమీషనర్ అనిల్‌కుమార్‌రెడ్డి,దూల్‌పేట్ ఎస్.టి.ఎఫ్.ఎ. టిమ్‌అధికారి అంజిరెడ్డి ప్రతిపాదించిన పిడియాక్టు ప్రతిపాదనలకు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.అంగూరు బాయ్‌పై 30 కేసులకు పైగా ఉన్నప్పటికి,గంజాయి అమ్మకాలు జరుపుతున్నట్లు ఉన్నాయి.20 ఎక్సైజ్ పోలీసు స్టేషన్లో,మరో 10 సివిల్ పోలీస్‌స్టేషన్‌లో కేసులు ఉన్నట్లు తెలిపారు.గంజాయి అమ్మకందారులపై కఠినంగా అణిచివేస్తామన్నారు.

## న్యాయవ్యవస్థలో పని ఒత్తిడి పెరిగింది

**- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి**

**చిక్కడపల్లి, మార్చి 11 ప్రభాతవార్త:**

న్యాయవ్యవస్థలో కూడా పని వత్తిడి పెరిగిందని, కోర్టు బెంచి నుంచి కింది దిగిన తర్వాత కూడా తమకు రెండింతలు పని ఉంటుందని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి అన్నారు. కమలాకర చారిటబుల్ ట్రస్ట్, లైనెస్ క్లబ్ ఆఫ్ సంస్కృతి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభ వ్యవస్థాపక అధ్యక్షురాలు భారతీ కమలాకర్, క్లబ్ అధ్యక్షురాలు కె.లలితా పరమేశ్వరి, కార్యదర్శి కృష్ణవేణి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాల చారి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ ఎస్.అనంతలక్ష్మి, ప్రముఖ రచయిత్రి డాక్టర్ ముక్తేవి భారతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'రమణీ రామాయణం' పేరుతో ఆధ్యాత్మిక సాహిత్య రూపకం పాత్రలు, పాత్రదారులు అద్భుతంగా నిర్వహించి ప్రశంసలు అందుకున్నారు.

# మధ్యతరగతి కుటుంబాలకు విద్య అవకాశాలు కల్పించడం విశేషం


బహుమతులు అందిస్తున్న లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 డిస్ట్రిక్ట్ చైర్మన్ పేరి నాగేశ్వరరావు, లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ శతాబ్ది పూర్వ అధ్యక్షురాలు పేరి విజయలక్ష్మి తదితరులు

**చిక్కడపల్లి, మార్చి 11 ప్రభాతవార్త:**

మధ్యతరగతి విద్యావకాశాలను కల్పించాలనే సంకల్పంతో స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి తోడ్పాటును అందించడం మంచి సంప్రదాయమని లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ శతాబ్ది పూర్వ అధ్యక్షురాలు పేరి విజయలక్ష్మి, లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 డిస్ట్రిక్ట్ చైర్మన్ పేరి నాగేశ్వరరావు అన్నారు. ప్రభుత్వమే అన్ని పనులు చేయలేదని, ప్రైవేటు భాగస్వామ్యంలో ఉన్నటువంటి చిన్న చిన్న స్కూల్లు, వ్యాపార దృక్పథంతో కాకుండా విద్యాభివృద్ధికి సహకరించాలన్నారు. మంగళవారం హోప్ మోంట్ నేషనల్ హై స్కూల్ వార్షికోత్సవాల సందర్భంగా జరిగిన కార్యక్రమానికి పేరి నాగేశ్వరరావు, పేరి విజయలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిని వెలిగించి ప్రారంభించి ప్రసంగించి వివిధ అంశాల్లో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి బంగారు పతకాలు, సర్టిఫికెట్స్ అందించే సభ జరిగింది. ప్రైవేట్ విద్యాలయాలకు తోడ్పాటును కొన్ని సంవత్సరాల నుంచి మధ్యతరగతి కుటుంబీకులలో పవర్ టి లైన్ లో ఉండేటువంటి కుటుంబంలో ఉండే విద్యార్థి విద్యార్థినులందరికీ చేయూతనిస్తున్నారన్నారు. కాగా విద్యార్థులకు అందించే సర్టిఫికేట్స్, బంగారు పతకాలన్నీ పేరి విజయలక్ష్మి స్పాన్సర్ చేయడం విశేషం. కార్పొరేటర్ పవన్ కుమార్ మాట్లాడుతూ వివిధ పోటీలలో గెలుపొందినటువంటి విద్యార్థి విద్యార్థులు అందరిని కూడా అభినందించారు. కార్యక్రమంలో జానీ మియా, ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పద్మావతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

## తై బజార్ వేలం పాట..



**కొంపల్లి, మార్చి 11, ప్రభాతవార్త**

కొంపల్లి పురపాలక సంఘ కార్యాలయంలో మంగళవారం ఉదయం 11 గంటలకు 2025-2026 ఆర్థిక సంవత్సరానికి గాను తై బజార్ వేలంపాట మున్సిపల్ కమీషనర్ ఎన్. కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నలుగురు పాటదారులు పాల్గొనడం జరిగింది. అత్యధిక పాట దారుగా ఎ.గోపాల్‌రెడ్డి రూ.15,10,000లకు పాడి తైబజార్ వేలం దక్కించుకున్నారు.

**ప్రజావాణిలో అచ్చయ్యనగర్ వాసుల ఫిర్యాదు**

**చిక్కడపల్లి, మార్చి 11 ప్రభాతవార్త:** రాంనగర్ డివిజన్‌లోని ఆజామాబాద్, అచ్చయ్యనగర్‌లో ఇంటి స్థలం యజమాని కాంతారావు అనే వ్యక్తి జీహెచ్ఎంసీ నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్నారని, ఈ ఇంటి నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని అయ్యనగర్ వాసులు వి.సుదర్శన్, డాక్టర్ కృష్ణమూర్తిలు మంగళవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి సెట్‌బ్యాక్ జరగకుండా రోడ్డును ఆక్రమించి ఇల్లు నిర్మిస్తున్నారని, దీని వల్ల బస్తీలోని ఫైరింజన్, ఇతర వాహనాలు రాలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. రోడ్డుపై గల టెలిఫోన్ స్తంభాన్ని ఆక్రమించి నిర్మాణ పనులు చేపడుతున్నారని, వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నిర్మాణాన్ని పరిశీలించి నిబంధనలు ఉల్లంఘిస్తే వెంటనే కూల్చివేస్తామని ముషీరాబాద్ సర్కిల్ డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ పి.రామానుజులరెడ్డి, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ దేవేందర్ తెలిపారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం


పట్టాభిపురం మున్సిపల్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న నాటి విద్యార్థులు

**హైదరాబాద్, మార్చి 11 ప్రభాతవార్త**

గుంటూరు పట్టాభిపురం మున్సిపల్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. 1964-75మధ్య చదివిన విద్యార్థులు చాలా మంది ఈ సమావేశంలో పాల్గొన్నారు. చిన్ననాటి జ్ఞాపకాలు, చేసిన అల్లరి పనులు గుర్తుకు తెచ్చుకొని అందరూ తమతమ అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమ ఉద్దేశ్యం పాత విద్యార్థులందరూ మళ్ళీ కలవడంతోపాటు స్కూల్ మూలస్తంభాలుగా నిలిచిన ఉపాధ్యాయులందరిని పక్షాన కార్యక్రమానికి వచ్చిన రాఘవేంద్రరావు, స్వరాజ్య లక్ష్మీకి విద్యార్థులందరి తరపున ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సమావేశం జరగడానికి ముఖ్యకారకులు రఘుకుమార్, పతంజలి, నరహరిరావు, సంధ్యశ్రీ, వరలక్ష్మీ, అపర్ణలకు ధన్యవాదాలు తెలియజేశారు.

# పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి


లబ్దిదారులకు చెక్కులను అందజేస్తున్న చాంద్రాయణగుట్ట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బోయ నగేష్

**చార్మినార్,మార్చి 11 ప్రభాతవార్త :**

పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తున్నదని చాంద్రాయణగుట్ట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బోయ నగేష్ అన్నారు.ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజురైన చెక్కులను ముగ్గురు మహిళలకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం సహాయనిధి పేదల పెన్నిదని,రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అభ్యున్నతి కోసం పాటు పడుతున్నదని తెలిపారు.సిఎం సహాయనిధి కింద చాంద్రాయణగుట్ట నియోజకవర్గం పరిధిలోని మున్నీర్ ఉన్నీసాకు 60 వేల రూపాయల చెక్కును,ఎం.పద్మావతికి 34 వేల రూపాయల చెక్కును, పి.అనురాధకు 30 వేల రూపాయల చెక్కును బోయ నగేష్ అందజేశారు.ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన నిధులు లబ్ధిదారులకు వైద్యం కోసం ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం


పారిశుద్ధ్య కార్మికుల కాళ్లు కడిగిన కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్

**అఫ్జల్‌గంజ్,మార్చి 11ప్రభాతవార్త:**

ప్రపంచ మహిళా దినోత్సవ భాగంగా జాంబాగ్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ ఆధ్వర్యంలో మంగళవారం పారిశుద్ధ్య కార్మికుల కాళ్లు కడిగి వారిన్ని సన్మానించారు. జాంబాగ్ డివిజన్‌లోని హిందీనగర్ స్పోర్ట్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పారిశుద్ధ్య మహిళా కార్మికుల కాళ్లు కడిగారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు తెల్లవారు జామున ఐదుగంటలకు రహదారులపై వచ్చి పారిశుద్ధ్య కార్మికులు రహదారులను శుభ్రం చేయడం పట్ల వారికి ఏమి చేసిన తక్కువేనన్నారు. దేశప్రధాన మంత్రి నరేంద్ర మోదీని ఆదర్శంగా తీసుకుని పారిశుద్ధ్య కార్మికులను సన్మానం చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు అమర్‌సింగ్ ,రేణుక,రఘు,రామకృష్ణ, శ్రీనివాస్ యాదవ్,విజయ్,ఖాజల్ తదితరులు పాల్గొన్నారు.

## 15న గచ్చిబౌలిలో " నేషనల్ జూరిస్ట్స్ కాన్ఫరెన్స్"

**-బ్రోచర్ ఆవిష్కరించిన విశ్రాంత ఛీఫ్ జస్టిస్ ఈశ్వరయ్య**


బ్రోచర్ ఆవిష్కరిస్తున్న జస్టిస్ ఈశ్వరయ్య, డా.విజయ్‌కుమార్‌గౌడ్, బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు

**హైదరాబాద్, మార్చి 11,ప్రభాతవార్త:**

బ్రహ్మ కుమారీస్ జూరిస్ట్స్ వింగ్ ఆధ్వర్యంలో ఈ నెల 15న గచ్చిబౌలిలోని గ్లోబ్ పీస్ ఆడిటోరియంలో ఉదయం 9.30గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు నేషనల్ జూరిస్ట్స్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు విశ్రాంత హైకోర్టు చీఫ్ జస్టిస్ వి. ఈశ్వరయ్య తెలిపారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సదస్సులో జడ్జిలు, జూడిషియల్ అధికారులు, న్యాయవాదులు, టాక్స్, ఫైనాన్స్ నిపుణులు, న్యాయ కళాశాల ప్రొఫెసర్లు హాజరవుతున్నారని తెలిపారు. ముఖ్య అతిథులుగా సుప్రీం కోర్టు జడ్జి జస్టిస్ సరస వెంకటనారాయణ భట్టి, తెలంగాణ హైకోర్టు జడ్జిలు విజయసేన్ రెడ్డి, శ్రీ సుధా, సూరేపల్లి నంద, లక్ష్మీనారాయణ అలిశెట్టి, త్రిపురా హైకోర్టు జడ్జి జస్టిస్ అమర్నాథ్ గౌడ్ హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో బ్రహ్మకుమారీస్ ప్రశాంతి, రజనీ, అంజలి, కవిత తదితరుల పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం

**-నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి**


వీరబాబుకి సీఎం సహాయనిధిని అందజేస్తున్న కొలన్ హన్మంత్ రెడ్డి

**నిజాంపేట్, మార్చి 11, ప్రభాతవార్త**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాచుపల్లి 2వ డివిజన్ ప్రగతి నగర్ ప్రెసిడెంట్ సురగణి వీరబాబు పెద్దనాన్న వీరాస్వామి గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేదని తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 4,00,000ల సీఎం సహాయనిధి ఎల్వోసీ ని మంజూరి చేయించారు. మంజూరి అయిన పత్రాలను వీరబాబుకి మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ 1వ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజిరెడ్డి, 126 డివిజన్ అధ్యక్షులు గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పద్మారావు, ప్రశాంత్ రెడ్డి, షఫీ, సురేందర్, శివ కుమార్, మల్లేష్, మొహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలి : స్పెషల్ ఆఫీసర్ సాయినాథ్



వివరాలు తెలుసుకుంటున్న స్పెషల్ ఆఫీసర్ సాయినాథ్

**దుండిగల్, మార్చి 11 ప్రభాతవార్త:** దుండిగల్ పురపాలిక సంఘం పరిధిలోని పలు వార్డుల్లో మంగళవారం స్పెషల్ ఆఫీసర్ సాయినాథ్ పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు. స్వచ్ఛసర్వేక్షన్‌కు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రహదారులకు ఇరువైపుల చెత్తకుప్పలు, పిచ్చిమొక్కలను ఎప్పటికప్పుడు తొలగించడంతో పాటు ఖాళీ ప్రదేశాల్లో గార్బెజి శుభ్రపరచాలని అధికారులకు సూచించారు. అదే విధంగా ప్లాస్టిక్ బ్యాన్‌లో భాగంగా కిరాణాషాపులు, హోటల్స్, రెస్టారెంట్లు తదితర వ్యాపార సముదాయాలలో తనిఖీలు నిర్వహిస్తూ 120మైక్రోన్ కంటే తక్కువ ఉన్న ప్లాస్టిక్ వాడితే సీజ్ చేసి జరిమాన విధించాలన్నారు. ప్లాస్టిక్ బదులుగా జ్యూటు బ్యాగులు, చేతి సంచులు వినియోగించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతరం పురపాలిక సంఘంలో ఏర్పాటు చేసిన ఎల్ఆర్ఎస్ హెల్ప్‌డెస్క్‌ను పరిశీలించారు. హెల్ప్‌డెస్క్ వద్దకు వచ్చే ధరఖాస్తుదారులను సమస్యలను త్వరితంగా పరిష్కరించాలన్నారు. మార్చి31లోగా ఎల్ఆర్ఎస్ చెల్లిస్తే 25శాతం రాయితీ లభిస్తుందని వివరించి ఎల్ఆర్ఎస్ చెల్లించే విధంగా అవగహాన పరిచాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. కార్యక్రమంలో కమీషనర్ వెంకటేశ్వర్‌నాయక్, ఏఈ సురేందర్‌నాయక్, సానిటరి ఇన్‌స్పెక్టర్ అంజయ్య, రామచందర్, ఎన్విర్మాన్మెంట్ ఇంజినీర్ సాత్విక్, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారు

**- మహంకాళి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు అనిత**



అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మహంకాళి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు అనిత

**సికింద్రాబాద్, మార్చి 11 ప్రభాతవార్త:**

అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫల్మండి డివిజన్ బీజేపీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కంటెస్టెడ్‌కార్పొరేటర్ మేకల కీర్తి హర్ష కిరణ్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అట పాటలతో మహిళా దినోత్సవం నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు అనిత, రాష్ట్ర పార్టీ నాయకురాలు లక్ష్మీ, పద్మజ హాజరై వివిధ ఆటల పోటీలలో విజేతలైన మహిళలకు బహుమతులు అందజేశారు. జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అనిత మేకల కీర్తి హర్ష కిరణ్‌లు మాట్లాడుతూ మహిళలు లేనిదే ఈ లోకం లేదని, మహిళలు అన్ని రంగాలలో రాణించాలనేదే ఈనాటి అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఉద్దేశమని, పరిపాలనాపరంగా, సామాజికపరంగా, ఉద్యోగపరంగా పురుషులకు దీటుగా మహిళలు రాణిస్తున్నారని అన్నారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మహిళలు అగ్రగామిగా ఉన్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహంకాళి జిల్లా మహిళా అధ్యక్షురాలు అనిత, అనూష, నాగ మల్లీశ్వరి, సరోజ మంజుల, కళావతి, భానుమతి, సత్యవతి, నాగరాణి, సుధా శ్యామల, శ్రీదేవి, ప్రేమలత, నాగలక్ష్మీ, భాగ్యమ్మ, నిర్మల, విజయలక్ష్మీ, పి. సత్యవతి సౌజన్య, లత, మోనిక మేరీ, స్రవంతి, శ్రావణి, జోష్నా తదితరులు పాల్గొన్నారు

## జిపి, ఎజిపిలను సత్కరించిన న్యాయవాదులు



జీపీ, ఏజీపీలను సత్కరిస్తున్న న్యాయవాదులు

**ముషీరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా కోర్టులో ప్రభుత్వ ప్లీడర్‌గా(జీపీ) నూతనంగా నియమితులైన బి.తిరుమలరెడ్డిని, అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్‌గా(ఏజీపీ) నియమితులైన బి.బాచిరెడ్డిలను రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయవాదులు ఘనంగా సత్కరించారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా కోర్టు ఆవరణలో జరిగిన అభినందన సభాకార్యక్రమంలో తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి హాజరై తిరుమలరెడ్డి, బాచిరెడ్డిలను శాలువాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ బార్ కౌన్సిల్ మాజీ ఛైర్మన్ ఎం.రాజేందర్‌రెడ్డి, బార్‌కౌన్సిల్ సభ్యులు జి.రామారావు, డి.మధుసూదన్‌రావు, కే.జనార్ధన్‌రెడ్డి, లింగం, సుంకిరెడ్డి, కే.సదానందం, యాదిరెడ్డి, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



రహ్మత్‌నగర్‌లో సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న కార్పోరేటర్ సిఎన్‌రెడ్డి

**యూసుఫ్‌గూడ, మార్చి 11, ప్రభాతవార్త :**

పేదరికంలో బాధపడుతూ ఆనారోగ్యాల భారీన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం భరోసాగా నిలుస్తుందని రహ్మత్ నగర్ కార్పోరేటర్ సిఎన్‌రెడ్డి అన్నారు. మంగళవారం రహ్మత్ నగర్‌లోని కార్పోరేటర్ కార్యాలయంలో డివిజన్‌కు చెందిన శ్రీమన్నారాయణకు రూ.60వేల చెక్కు, సైదాహబీబున్నిసా రూ.60వేలు, ఫిరోదోస్ తర్రానుమ్ రూ.47,500, నసీర్‌ఖాన్‌కు రూ.60వేల చెక్కులను ఆయన అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వేళల ప్రజలకు అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.

### తాగునీటి సమస్యలు రాకుండా చర్యలు

వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు తగిన విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని రహ్మత్‌నగర్ కార్పోరేటర్ సిఎన్ రెడ్డి అన్నారు. మంగళవారం కార్పోరేటర్ కార్యాలయంలో హెచ్ఎండబ్లుఎస్ అండ్ ఎస్‌బి అధికారులతో సమావేశం అయ్యారు. జలమండలి ఎమ్‌డి అశోక్‌రెడ్డి ఆదేశాల మేరకు వేసవిలో డివిజన్‌లోని ప్రజలకు తాగునీటి సమస్యలు, శివరేజ్ సమస్యలు రాకుండా చూడాలని కోరారు. ఈకార్యక్రమంలో మానేజర్లు రాజేందర్, సూర్యప్రకాష్, జయప్రకాష్, ప్రేమ్‌కుమార్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణలో కూడా కూటమి రావాలని ఆకాంక్షిస్తున్నాం

**-టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా**



సమావేశంలో మాట్లాడుతున్న సాయిబాబా

**ముషీరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో మాదిరిగా తెలంగాణలో కూడా తెలుగుదేశం, బీజేపీ, జనసేన కూటమి రావాలని ఆకాంక్షిస్తున్నామని తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా అన్నారు. మంగళవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మాభిమానాన్ని ఉద్దీపించే లక్ష్యంతో ఆనాడు స్వర్గీయ ఎన్టీఆర్ సినీరంగంలో వస్తున్న కోట్ల రూపాయల ఆదాయాన్ని వదులుకొని, 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీ స్థాపించారని గుర్తు చేశారు. ఈనాటికీ ఎన్టీఆర్ సిద్ధాంతాలను, ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకుని అధికారంలో ఉన్నా, లేకున్నా తెలుగుదేశం పార్టీ ప్రజల భాగస్వామ్యంతో, ప్రజలతో మమేకమవుతూ ముందుకుసాగుతోందని స్పష్టం చేశారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పోటీ చేయనప్పటికీ, పార్టీలో భాగస్వామ్యమై ఉంటూ ఇటీవల జరిగిన సభ్యత్వనమోదు కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు చురుగ్గా పాల్గొని రెండు లక్షలకు పైగా సభ్యత్వాలను నమోదు చేయించటం అభినందనీయమని, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదములు తెలియచేస్తున్నామని అన్నారు. తెలంగాణలో కూడా కూటమిని ఆహ్వానిస్తూ, రాబోయే కాలంలో తెలుగుదేశం వెలుగునిత్యం అనే నినాదాన్ని నిజం చేస్తూ గెలిపించుకుని పునర్వైభవం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని అధిష్టానానికి విన్నవిస్తున్నామన్నారు. అదే విధంగా మార్చి 29న తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు మీమీ నియోజకవర్గాలలో, డివిజన్, గ్రామ, వార్డులలో పార్టీ జెండా ఆవిష్కరణ చేసి, ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి, నివాళులర్పించాలని కోరారు. ఆవిర్భావ దినోత్సవం రోజు ఎవరి శక్తి మేరకు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి, కార్యక్రమాల నివేదికను రాష్ట్ర కార్యాలయానికి పంపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీడీపీ నేతలు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, పెద్దోజు రవీంద్రాచారి, ఎస్.ప్రకాష్, తడక వినోద్, శ్యాంసుందర్, భాను ప్రకాష్, కిరణ్, సత్యనారాయణ, ఎన్.వి.అప్పారావు పాల్గొన్నారు.

## అనుమతి లేని బహుళ అంతస్థు కూల్చివేత



ఎర్రగడ్డలో హనుమంతుడు లేని బహుళ అంతస్థుని కూల్చివేసిన జిహెచ్ఎమ్‌సి టౌన్‌ప్లానింగ్ అధికారులు.

**యూసుఫ్‌గూడ, మార్చి 11, ప్రభాతవార్త :**

ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని యూసుఫ్‌గూడ సర్కిల్ జిహెచ్ఎమ్‌సి డిసి జక్కియా సుల్తానా పేర్కొన్నారు. ఎర్రగడ్డలో అఫ్సర్ బిల్డింగుకు జి ప్లస్ 2 అనుమతులు తీసుకుని 3,4,5వ ఫ్లోరు పెంట్‌హౌస్ నిర్మించడంతో ప్రజా వాణిలో అందిన ఫిర్యాదుల మేరకు యూసుఫ్‌గూడ, సర్కిల్ 19 టౌన్‌ప్లానింగ్ అధికారులు మంగళవారం కూల్చివేశారు. అనుమతులు రెండు ఫ్లోర్లకు తీసుకుని అదనంగా మూడు ఫ్లోర్లు నిర్మించడం సమంజసం కాదని అలాంటి అనుమతులు లేని భవనాలను ఇప్పటికే మరికొన్నింటిని గుర్తించడం జరిగిందని వాటికి నోటీసులు కూడా అందించామని తొందరలో వాటిపై తగు చర్యలు తీసుకుంటామని టిపివో నరేష్ పేర్కొన్నారు.

## టిటిడి స్వామివారిని దర్శించుకున్న ముప్పిడి గోపాల్



స్వామివారిని దర్శించుకున్న ముప్పిడి గోపాల్

**కంటోన్మెంట్, మార్చి 11 ప్రభాతవార్త:**

తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో బాగుండాలని టీటీడీ స్వామి వారిని వేడుకున్నట్లు బోయిన్పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ ముప్పిడి గోపాల్ తెలిపారు మంగళవారం కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత ముప్పిడి గోపాల్ టిటిడి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు

### పహాడి హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**అడ్డగుట్ట, మార్చి 11 ప్రభావార్తః** ఆలయాల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి తమకు తోచిన సహాయాన్ని అందిస్తే శిథిలావస్థలో ఉన్న చరిత్ర కలిగిన ఆలయాలు మరింత అభివృద్ధి చెందుతాయని, అందుకు దాతలు ముందుకు రావాలని తుకారాంగేట్ శ్రీ పహాడీ హనుమాన్ దేవాలయం చైర్మన్ మేకల లక్ష్మణ్ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు తుకారంగేట్ లోని శ్రీ పహాడ్ హనుమాన్ దేవాలయానికి అభివృద్ధికి ఆదిత్య కన్స్ట్రక్షన్ కంపెనీ జనరల్ మేనేజర్, సీజీఎన్ శ్రీనివాస్ రావు మంగళవారం ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపి ఆలయ ప్రాంగణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను, నాణ్యతను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు ఆదం భరత్ కుమార్ ధర్మకర్తలు కరణం విష్ణు, విట్టల్, లలిత్ కుమార్, ఎల్ మూర్తి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## మహిళలు చిత్తశుద్ధితో పనిచేస్తే ఏదైనా సాధించవచ్చు

**సైఫాబాద్, మార్చి 11 ( ప్రభాతవార్త:**

మహిళలు చిత్తశుద్ధితో లక్ష్యంపై గురిపెడితే దేనినైనా సాదించగలుగుతారని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క చెప్పారు. తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టిటిఎ) మహిళా ఫోరం ఆధ్వర్యంలో వర్చువల్ జరిగిన అంతర్జాతీయ ఉమెన్స్ డే కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. మహిళల సాధికారత కోసం తాను చేసిన పోరాటాన్ని వివరించారు. ఐపిఎస్ అధికారిణి బడుగుల సుమతి, పల్లచొల్లలు సీత మాట్లాడుతూ మహిళలు అభివృద్ధి చెందితేనే దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని చెప్పారు. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ అధ్యక్షుడు మల్లిపెద్ది నవీన్‌రెడ్డి, వ్యవస్థాపకులు పైళ్ళా మల్లారెడ్డి, సలహా కమిటీ అధ్యక్షుడు డాక్టర్ విజయ్‌పాల్‌రెడ్డి, ప్రతినిధులు డాక్టర్ మోహన్‌రెడ్డి, అనుగు శ్రీని, కంచరకుంటల వంశీరెడ్డి, మహిళా కమిటీ సలహాదారు పల్లవిరెడ్డి రామిడి, డైరెక్టర్ కవితారెడ్డి, ప్రతినిధులు దీపికారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కరాటే శ్రీరామ్‌ను సన్మానించిన కార్పొరేటర్



కరాటే శ్రీరామ్‌ను శాలువాతో సత్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్, కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

**నాచారం, మార్చి 11 ప్రభాతవార్త :** దళిత సంఘాల జేఏసీ (డిఎస్‌జేఏసీ) నాచారం డివిజన్ కన్వీనర్‌గా నూతనంగా ఎన్నుకోబడిన కరాటే శ్రీరామ్ మంగళవారం నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేకర్, బీఆర్ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్‌ను దళిత సంఘాల జేఏసీ నాయకులు మర్యాదపూర్వకంగా వారి నివాసంలో కలిశారు. దళిత సంఘాల జేఏసీ కన్వీనర్‌గా కరాటే శ్రీరామ్ ఎన్నికవ్వడం అభినందనీయమని కరాటే శ్రీరామ్ గారితో 25 సంవత్సరాల అనుబంధం ఉందని ఎందరో విద్యార్థులకు కరాటే నేర్పిస్తూ ఎంతో సేవ చేసేవాడని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేకర్ అన్నారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన జేఏసీ నాయకులను కార్పోరేటర్ శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్ల రాధాకృష్ణ, వేముల మారయ్య, పొరపాక అంజి, కొమ్మగళ్ళ వెంకటేష్, దాసరి కర్ణ, సంతోష్, మహేష్, అశోక్ కుమార్, సురేందర్, బారాస నాయకులు పాల్గొన్నారు.

## విశేష సేవలు అందించేవారికి సత్కారం



స్పోర్ట్స్ ఎక్సలెన్స్ అవార్డులకు సంబందించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్

**యూసుఫ్‌గూడ, మార్చి 11, ప్రభాతవార్త :**

సమాజ శ్రేయస్సుతో పాటు సేవా రంగాలలో విశేష సేవలు అందించే వారిని గుర్తించి ఘనంగా సత్కరించుకోవడం ప్రశంసనీయమైన అంశమని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం విద్య, వైద్య, క్రీడా, వ్యాపార స్త్రీశక్తి రంగాలలో విశేష సేవలు అందించిన వారికి జేఎంజీ (గ్రూప్స్) ఆధ్వర్యంలో ఆవార్డులు అందజేయనున్నారు. రైజింగ్ తెలంగాణ సిఎస్ఆర్ ఆవార్డులో భాగంగా స్పోర్ట్స్ ఎక్సలెన్స్ ఆవార్డుకు సంబందించిన వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. క్రీడా కారులకు ప్రోత్సహిస్తు మరింత మందిని ఇన్‌స్పెయిర్ అవ్వడానికి క్రీడాకారులను ఘనంగా సత్కరించుకోవాలని అనుకుంటున్నామని ఇప్పటికే 4పర్యాయాలు ఈ ఆవార్డులని సేవారంగాలలో విశిష్ట సేవలు చేసిన రియల్ హీరోలకు అందించామన్నారు. ఈసంవత్సరంతో 5వ సారి అని జెఎంజీ గ్రూప్ సియివో జగన్నాధం మాదిరెడ్డి తెలిపారు. విద్య, వైద్య, క్రీడా, వ్యాపార, స్త్రీ శక్తి రంగాలలో సేవలు అందిస్తున్న వారు తమ నామినేషన్‌లను అందిచ్చవచ్చన్నారు. ఏప్రిల్ 20వరకు నామినేషన్‌లను స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జెఎంజీ గ్రూప్ డైరెక్టర్ పవన్, సెవెన్ హెచ్‌స్పోర్ట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బి.వెంకటేష్, తెలంగాణ ఒలంపిక్ సంఘం మాజీ కార్యదర్శి మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో 18న జాతీయ బిసి మహిళా సదస్సు



జాతీయ బిసి మహిళా సదస్సు పోస్టర్ ఆవిష్కరిస్తున్న పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, చిత్రంలో గుజ్జ కృష్ణ, మట్ట జయంతి గౌడ్ తదితరులు

**హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త**

వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలని డిమాండ్ చేస్తూ జాతీయ ఓబీసీ మహిళా సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షురాలు మట్ట జయంతి గౌడ్ ఆధ్వర్యంలో ఈనెల 18, 19 తేదీల్లో ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో జాతీయ బీసీ మహిళా సదస్సు ఏర్పాటు చేశారు. సదస్సు పోస్టర్‌ను గురువారం గాంధీభవన్‌లో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ ఆవిష్కరించారు. అనంతరం మీడియా సమావేశంలో మట్ట జయంతి గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ తదితరులు మాట్లాడుతూ చట్ట సభలలో మహిళలకు కేటాయించిన 33 శాతంలో బీసీ మహిళలకు 50శాతం సబ్ కోటా కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీ మహిళా సబ్ కోటకు రాజ్యాంగ బద్దంగా రక్షణ కల్పించాలన్నారు. దేశ వ్యాప్తంగా బీసీ కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. మహిళా బిల్లులో రాజకీయ రిజర్వేషన్లతో పాటు విద్యా, ఉద్యోగాలలో కూడా 50శాతం రిజర్వేషన్లను కల్పించాలని అన్నారు. మహిళల రక్షణ కోసం, సంక్షేమం కోసం మరిన్ని చట్టాలను తెవాలని కోరారు.

## సమస్యల పరిష్కారమే ధ్యేయం : ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్, మార్చి 11 ప్రభాతవార్త:** నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా నిర్వహిస్తున్న బస్తీ పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ కంటోన్మెంట్ వార్డ్ 6 లోని అంబేద్కర్‌నగర్ బస్తీలో పర్యటించి స్థానికుల సమస్యలు తెలుసుకున్నారు. ముఖ్యంగా బస్తీ వాసులు ఇండ్ల పట్టాలు, డ్రైనేజీ వ్యవస్థ, సిసి రోడ్లు ఏర్పాటు చేయవలసిందిగా ఎమ్మెల్యేను కోరారు. అలాగే అంబేద్కర్‌నగర్ బస్తి ఏ పోలీస్ స్టేషన్ పరిధిలో కి వస్తుందన్న అంశంపై కొంత కన్ఫ్యూజన్ నెలకొన్న నేపథ్యంలో స్థానికులు తమ సమస్యను ఎమ్మెల్యేకు తెలియజేశారు. ఆయన ఏసీపీ తో మాట్లాడి తక్షణమే సమస్యను పరిష్కరించాల్సిందిగా సూచించారు. డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్ల విషయంలో సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు సైదులు, అజయ్ కుమార్, బాలరాజు యాదవ్ పాల్గొన్నారు.



బస్తీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

### మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారు

ఒకప్పుడు ఇంటికే పరిమితమైన మహిళలు నేడు అన్ని రంగాలలో పురుషులకు దీటుగా రాణిస్తున్నారని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం బాలంరాయిలోని లీ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిదిగా హాజులై ప్రసంగించారు. ఈ సందర్భంగా మహిళలకు వివిధ రకాల పోటీలు నిర్వహించి ఎమ్మెల్యే శ్రీ గణేష్ చేతుల మీదుగా విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు మహిళలు నిర్వహించిన ఆటపాటలతో నృత్యాలతో ఎమ్మెల్యే శ్రీ గణేష్ స్టెప్పులు వేశారు.

## ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**బేగంపేట మార్చి 11,ప్రభాతవార్త**

ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకాన్ని సాంప్రదాయ వృత్తుల వారు సద్వినియోగం చేసుకోవాలని రాంగోపాల్‌పేట డివిజన్ కార్పోరేటర్ చీరె సుచిత్ర శ్రీకాంత్ పిలుపు నిచ్చారు. మంగళవారం డివిజన్ పరిధిలోని పాన్ బజార్ లో వార్డు డెవలప్‌మెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం నమోదు కార్యక్రమాన్ని కార్పోరేటర్ చీరె సుచిత్ర ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ...స్వర్ణకారులు, క్షురకులు, దర్జీలు తదితర 18కుల వృత్తుల వారు ఈ పథకంలో తమ పేరు నమోదు చేసుకోవాలని కోరారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చీరె శ్రీకాంత్ మాట్లాడుతూ 2023సెప్టెంబరు 17 ప్రధాని నరేంద్ర మోదీ ఈ పథకాన్ని ప్రారంభించారని, పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన ఈ పథకం 2028వరకు అమలులో ఉంటుందన్నారు. ఆయా కుల వృత్తుల వారికి వారి వారి నైపుణ్యాలను మెరుగుపర్చుకోవడానికి ముందుగా 15రోజుల పాటు శిక్షణ ఇస్తారని శిక్షణ జరిగినన్ని రోజులు రోజుకు రూ 500లు స్టైఫండ్ గా ఇస్తారన్నారు. అనంతరం వారు తమ కుల వృత్తులను అభివృద్ధి చేసుకునేందుకు లోన్లను కూడా ఇప్పించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి ప్రతినిధి బైరిశెట్టి అశ్విని, జిల్లా లింగ్విస్టిక్ మైనార్టీ మోర్చా కో కన్వీనర్ నితీశ్‌భోలే, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఆనంద్ వ్యాస్, డివిజన్ ఉపాధ్యక్షులు సాగర్, మహిళా మోర్చా డివిజన్ అధ్యక్షురాలు స్వప్న, కోమల్‌శర్మ, కిరణ్‌షా, ఓబీసీ మోర్చా డివిజన్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్, శ్రీనివాస్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి సీనియర్ నేతలు ఏనుగుల సందీప్, గోపీ కిషన్, నరేంద్ర పాల్, ధన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం కోసం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న కార్పోరేటర్ చీరె సుచిత్ర శ్రీకాంత్.

## ప్రణయ్ హత్యకేసులో నిందితులకు సరైన శిక్షపడింది

**సైఫాబాద్, మార్చి 11 ప్రభాతవార్త:**

ప్రణయ్ హత్య కేసులో జిల్లా ఎస్సీ, ఎస్టీ కోర్టు ఇచ్చిన పరువు హత్యలు చేస్తున్న కుల దురాచార హంతక ముఠాలకు ఒక గుణపాఠం కావాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ హెచ్చరించారు. ఈ కిరాతక హత్య కేసును విస్తృతస్థాయిలో విచారణ జరిపి హంతకులకు శిక్షలు పడే విధంగా విధులను నిర్వహించిన పోలీసు అధికారులను ఆయన అభినందించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేవంలో వడ్లమూరి మాట్లాడుతూ ఈకేసులో ప్రదాన నిందితుడు బిహారి సుఫారీ గ్యాంగ్ స్టార్ కిరాయి హంతకుడు సుభాష్‌శర్మకు ఉరిశిక్ష, మిగతా హంతకు ముఠాకు జీవిత ఖైదీ శిక్షలు జిల్లా కోర్టు విధించడం దోషులందరికి సరైన శిక్ష పడిందని అశిస్తున్నామని చెప్పారు. ఈ తీర్పు దళిత సమాజం మొత్తం స్వాగతిస్తున్నదన్నారు. ఇప్పటికైనా కులాంతర వివాహాలు చేసుకున్న దంపతుల పట్ల వారి తల్లి దండ్రులు, బంధువులు కుల వివక్షతతో చూడకుండా సామాజిక కుటుంబం, మానవతా బాధ్యతతో వ్యవహరించాలని ఆయన కోరారు. కోర్టు తీర్పు వచ్చిన నేపథ్యంలో ప్రణయ్ తల్లికి, భార్య, ఆమె కుమారుడికి కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలని ఆయన డిజిపికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గోలి నరేష్, ప్రవీణ్‌కుమార్, సుబ్బారావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వడ్లమూరి కృష్ణస్వరూప్

## "జిజ్ఞాస" పరిశోధనాత్మక వ్యాసాల కార్యశాల



"జిజ్ఞాస" పరిశోధనాత్మక వ్యాసాల కార్యశాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర ఖజానా, లెక్కల శాఖ ఉపసంచాలకురాలు జి. వసుంధర

**చిక్కడపల్లి, మార్చి 11 ప్రభాతవార్త:**

ప్రముఖ సాంస్కృతిక సంస్థ నవ్య నాటక సమితి ఆధ్వర్యములో "జిజ్ఞాస" పరిశోధనాత్మక వ్యాసాల కార్యశాలను ఈనెల 15న ఆన్‌లైన్ వర్క్‌షాప్‌ను నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షుడు వేమరాజు విజయ కుమార్, సమన్వయకర్తలు నిష్టల సుధామాల, మధుమతి కులకర్ణి తెలియజేసారు. భారతీయ శాస్త్రీయ నృత్యరీతులలోని వైశిష్ట్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పడానికి పరిశోధనా అంశాలను యే విధముగా ఎంపిక చేసుకోవాలి, పరిశోధనా పద్ధతులను వాడుతూ ప్రామాణిక పరిశోధనా వ్యాసాలను , సిద్దాంత వ్యాసాలను రూపొందించుకునే విధానంపై ప్రముఖ నృత్యగురువు, అమెరికాలోని ఆర్యా విశ్వవిద్యాలయ ఆచార్యులు డాక్టర్ వేలూరి సుమిత్ర ఈ కార్యశాలను నిర్వహిస్తారని వారు వివరించారు. మంగళవారం చిక్కడపల్లిలోని సమితి కేంద్ర కార్యాలయంలో ఈ కార్యక్రమానికి సంబంధించిన కార్యశాల పోస్టర్ (గోడపత్రిక) ను రాష్ట్ర ఖజానా మరియు లెక్కల శాఖ ఉపసంచాలకురాలు జి. వసుంధర సమితి సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. శాస్త్రీయ పరిశోధనతోపాటుగా సమకాలీన విషయ అనుసంధానంతో వ్యాసరచనాపద్ధతులలోని క్రమము, మెలకువలు, అంశాల ఎంపిక, విషయసంగ్రహము వంటి అనేక విషయాలను ఈ కార్యశాలలో వివరిస్తారని సుధామాల తెలిపారు.

## వాటర్ వర్క్స్ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలి



వాటర్ వర్క్స్ కమిషనర్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న ఎం.నర్సింహ్మా

**సైఫాబాద్, మార్చి 11 ప్రభాతవార్త:**

దశాబ్దాల తరబడి హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అండ్ సివరేజ్ బోర్డులో పనిచేస్తున్న ఉద్యోగులకు తక్షణమే పదోన్నతులు కల్పించాలని హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సివరేజ్ బోర్డు స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) గౌరవ అధ్యక్షుడు ఎం.నర్సింహ్మా కోరారు. ఈ మేరకు మంగళవారం బోర్డు కమిషనర్‌కు ఆయన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఎం.నర్సింహ్మా మాట్లాడుతూ 1990 నుంచి బోర్డులో పనిచేస్తున్న ఉద్యోగులకు పదోన్నతులు లేవని, దీంతో వారు తీవ్రమైన నిరాశతో ఉన్నారని, ఏలాంటి పదోన్నతి పొందకుండానే పదవి విరమణ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టప్రకారం ఉద్యోగులకు పదోన్నతులు కల్పించి, న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు కె.రమేష్, ప్రధాన కార్యదర్శి జిబి సర్వేశ్వర్‌రావు, దేవదాస్, జి.ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో ఆస్తి పన్ను చెల్లించాలి

**గోషామహల్, మార్చి 11**

**ప్రభాతవార్త:**

గోషామహల్ నియోజకవర్గంలో సకాలంలో ఆస్తి పన్ను చెల్లించాలని గోషామహల్ సర్కిల్ డిప్యూటి మున్సిపల్ కమీషనర్ లావణ్య కోరారు. విధి నిర్వహణలో అధికారులు, సిబ్బందితో సమన్వయంతో కలిసి ముందుకు వెళ్లి మార్చి 31వ వరకు ఆస్తి పన్నును వసూలు చేయాలన్నారు. ఉద్యోగులు కూడా ఖచ్చితంగా నిర్దేశించిన సమయానికి వచ్చి విధులకు హాజరు కావాలన్నారు. స్థానిక ప్రజల ఫిర్యాదులపైఎప్పటికప్పుడు స్పందిస్తూ ఆయా సమస్యలను పరిష్కరించాలన్నారు. ఇక అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని సర్కులర్ విడుదల చేసినట్లు చెప్పారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
మల్కాజ్‌గిరి సర్కిల్-28
నిట్ నెం. 60/EE-28/SBZ/GHMC/2024-25. పని పేరు: నిర్వహణ పనులు ఇతరములు-01. అంచనా మొత్తం (రూ.లక్షలలో) : 9.90. బిడ్ దాఖలు ప్రారంభ తేదీ, సమయం, బిడ్ దాఖలు ముగింపు తేదీ, సమయం: 11.03.2025 మ.3.30గం. మరియు 18.03.2025 మ.3.30గం. అధికారి పేరు, చిరునామా, సెల్ నం: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 9154796465, 7331189186. తదుపరి వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ http://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ నెం.28, GHMC.
DIPR.NO.11250-PP/CL/ADVT/1/2024-25 తేదీ: 11.03.2025

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS

CHANGE OF NAME
★ I, JAYAPAL REDDY S/o Late Mayreddy Ram Reddy R/o. H.No. 53A, B-Block, Vasavi Cly, Picket, Sec'bad. T.S. Changed My Name As MAYREDDY JAYAPAL REDDY.

LOST
★ I, MIDDE LAXMI D/o MIDDE KRISHNAIAH R/o H.No.325, Ward No.7, Saibaba Huts, Gunrock, Sec'bad. while I went to Net Shop taking form of RRB at Teachers Cly, Lalbazar. I Lost my Original Secondary School Certificate (SSC Memo) Hall Ticket No.1103115903. If anyone found Plz Cont: 6305564964.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## స్థలాలను పరిరక్షించాలని ఎంఆర్ఓకు కార్పొరేటర్ శ్రీవాణి వినతి



ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేస్తున్న శ్రీవాణి

**హుడా కాంప్లెక్స్, 11 మార్చ్, ప్రభాతవార్త :** సరూర్‌నగర్ డివిజన్ పరిధిలో కబ్జాకు గురి అవుతున్న సర్వే నం.24లోని రెవెన్యూ స్థలాలను రక్షించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సరూర్ నగర్ ఎమ్మార్వో వేణుగోపాల్‌కు కార్పొరేటర్ శ్రీవాణి వినతిపత్రం అందజేశారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతు ప్రజలకు చెందిన ఈ భూములు అక్రమంగా ఇతరుల చేతికి వెళ్లకుండా కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. అదే విధంగా, డివిజన్‌లో అర్హులైన నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు.ప్రభుత్వ హౌసింగ్ స్కీమ్ కింద అన్ని అర్హులకూ తమ హక్కు గల నివాసం అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.ప్రజల హక్కులను పరిరక్షించేందుకు, సంక్షేమ పథకాలను ప్రతి అర్హునికి అందించేందుకు నిరంతరం కృషి చేస్తామని శ్రీవాణి అన్నారు. వినతిపత్రం సమర్పించిన వారిలో సాతెల్లి నాగరాజ్, పున్న గోవర్ధన్ , దేవేందర్ పాల్గొన్నారు.

## దేవాలయాలను పరిరక్షించాల్సిన బాధ్యత భక్తులదే



భూమి పూజ చేస్తున్న కాలనీ వాసులు

**హుడా కాంప్లెక్స్, 11 మార్చ్, ప్రభాతవార్త:**
హిందూ దేవాలయా లను పరిరక్షించాల్సి న బాధ్య తభక్తులది, కాలనీ వాసులదేనని బిజెపి కార్పొరేటర్లు రాధా ధీరజ్ రెడ్డి, ఆకు ల.శ్రీవాణి లు అన్నా రు. సోమవారం సరూర్నగర్ డివిజన్‌లోని డాక్టర్స్ కాలనీలో శివ సూర్య రామాలయం శంఖుస్థాపన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. వేదపండితులు బ్రహ్మశ్రీ సన్నిధానం శ్రీధర శర్మ చేతుల మీదుగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వారు మాట్లా డుతూ ఎక్కడ లేని సూర్యదేవాలయం మన ప్రాంతములో వస్తున్నది అని భక్తులు ఆరోగ్య రీత్యా పూజలు చేసుకునే భాగ్యన్ని ప్రసాదిస్తున్న డాక్టర్స్ కాలనీ లోని శ్రీ సూర్య రామాలయం ట్రస్ట్ బోర్డు సభ్యలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిని రామమూర్తి, వక్కలంక శ్రీనివాస రావు, రామాచార్యులు, శ్రీనివాస్, శివరాం, దయాకర్, జనార్దన్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, సత్యనారాయణ, కృష్ణ, చంద్రయ్యా, రామన్ గౌడ్, నరేష్, మమత, సరిత, నిత్య, కృష్ణకుమారి, సంధ్య, రాధిక, రమ, సరూర్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు బోయిన శంకర్ యాదవ్, సిద్దు, కబీర్ దాస్ పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న పన్నెండు మంది అరెస్ట్



**హుడా కాంప్లెక్స్, 11 మార్చ్, ప్రభాతవార్త:** పేకాట ఆడుతున్న పన్నెండు మందిని సరూర్ నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. సి ఐ సైదిరెడ్డి తెలిపిన వివరలప్రకారం 10వ తేదీ వి వి నగర్ బస్ స్టాప్ దగ్గర ఇంటినంబర్ 2174 లో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో రైడ్ చేసి అక్కడ పేకాట ఆడుతున్న 12 వ్యక్తులను అదీనంలోకి తీసుకొని వారి వద్ద నుండి 35,360/ రూపాయలు డబ్బులు, 208 (04 ప్యాకెట్స్) పెకముక్కలు, 12 మొబైల్ ఫోన్లను స్వాదీనము చేసు కొని వారిని సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ కి తరలించినట్లు తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించడం జరుగుతుంది తెలిపినారు. పేకాట ఆడటం చట్ట విరుద్దం అని పేకాట ఆడిన వారిపై చట్ట పరమైన చర్యలు తప్పవని సి ఐ సైదిరెడ్డి తెలిపారు.

## భవన్స్ వివేకానంద కళాశాలలో ఎన్‌సిసి విద్యార్థులకు వీడ్కోలు



**నేరేడ్‌మెట్, మార్చి 11,ప్రభాతవార్త :**
భవన్స్ వివేకానంద కళాశా లకు చెందిన 12/2 కోయ్ ఎన్ సి సి యూనిట్ వివేక్ భారతి వద్ద వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అవుట్ గోయింగ్ సీనియర్ విద్యార్థులకు జూనియర్లు భావోద్వే గంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా రిటైర్డ్ సుబేదార్ మేజర్ ప్రీత్పాల్ సింగ్, సుబేదార్ మేజర్ పురుషోత్తం సింగ్, సుబేదార్ నిర్మల్ సింగ్ తదితర ప్రముఖులు హాజరయ్యారు. ప్రముఖ అతిధులుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఎస్.వి.ఆర్.కె. చౌదరి, ఎన్ సి సి కమిటీ సభ్యులు, విభాగా ధిపతులు ఈ వేడుకలో పాల్గొన్నారు.భారత సైన్యంలో నియమి తులైన కళాశాల పూర్వ విద్యార్థి లెఫ్టినెంట్ జ్ఞానేంద్ర కుమార్ ఈ సందర్భంగా క్యాడెట్లకు అర్మీ లోని వివిధ అంశాల పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అవుట్ గోయింగ్ క్యాడెట్ల అంకిత భావాన్ని గుర్తించి, వారికి అభినందనలు, ధృవీకరణ పత్రాలను అందించారు. జూనియర్ క్యాడెట్లు సీనియర్లకు కృతజ్ఞతలు తెలి పారు, సీనియర్లు తమ ఎన్సీసీ అనుభవాలను వారితో పంచుకు న్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించారు. భావోద్వేగభరితంగా వీడ్కోలు కార్యక్ర మం జరిగింది. సీనియర్ క్యాడెట్లు తమ భవిష్యత్ ప్రయాణా న్ని కొనసాగిస్తున్నప్పటికీ, వారి నిబద్ధత, సేవాభావం తదుపరి తరం క్యాడెట్లకు స్ఫూర్తినిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తీగల అజిత్ రెడ్డి దంపతులను పరామర్శించిన కెటిఆర్

**మలక్ పేట ,మార్చి 11, ప్రభాతవార్త:**
మలక్ పేట నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జ్ తీగల అజిత్ రెడ్డి, మూసారం బాగ్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తీగల సునరితా రెడ్డి దంపతుల కుమారుడు కనిష్క్ రెడ్డి ఓఆర్ ఆర్ రోడ్డు ప్రమాదంలో ఐదు రోజుల క్రితం మృతి చెందిన విషయం తెలిసిందే. మంగళవారం నాగోల్ పీబీఆర్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన దిన కర్మ కార్యమానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. కనిష్క రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి తీగల అజీత్ రెడ్డి, సునరితా రెడ్డి దంపతులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎల్ బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మాజీ హోం మంత్రి మహమూద్ అలీ, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, గ్రేటర్ బిఆర్ఎస్ కార్యదర్శి ఆజాం ఆలీ, మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి స్వర్ణలత రెడ్డి, మాజీ చైర్మన్లు రాధా, అనిత నాయక్, మాజీ వైస్ చైర్మన్ కోరుడు భూమేష్,సాయ భువనేశ్వరి, డివిజన్ అధ్యక్షులు చల్లూరి రఘునందన్ రెడ్డి, మంచి కంటి జగన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తీగల అజిత్ రెడ్డి, సునరిత రెడ్డి దంపతులను పరామర్శిస్తున్న కేటీఆర్, చిత్రంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తదితరులు

## డిఎస్‌జెఎసి డివిజన్ కన్వీనర్ కరాటే శ్రీరామ్‌కు సన్మానం



కరాటే శ్రీరామ్‌ను శాలువాతో సత్కరిస్తున్న బిజేపీ నాయకులు మల్లెల నర్సింగ్‌రావు

**నాచారం, మార్చి 11 ప్రభాతవార్త :** దళిత సంఘాల జేఏసీ (డిఎస్‌జేఏసీ) నాచారం డివిజన్ కన్వీనర్‌గా నూతనంగా ఎన్నుకో బడిన కరాటే శ్రీరామ్‌ను పలువురు నాయకులు మంగళవారం శాలువతో ఘనంగా సన్మానించి అభినందించారు. బిజెపి మేడ్చ ల్ జిల్లా ఉపాధ్యక్షుడు అధ్యక్షుడు మల్లెల నర్సింగ్ రావు, ఆటో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య, నాచారం మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొరపాక అంజి, మాదిగ నాచారం మాదిగ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పొన్నాల మహేం దర్ మాదిగ, ఎల్ల సంతోష్‌మాదిగ, బొడ్డు శివ అద్వైత్ డిఎస్ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



క్రీడా పోటీల్లో పాల్గొన్న విధ్యార్థులు

**తార్నాక, మార్చి 11 ప్రభాతవార్త :** శ్రీ చైతన్య విద్యా సంస్థల అధినేత బీఎస్ రావు జ్ఞాపకార్థం నిర్వహించిన క్రీడల్లో నాచారం బ్రాంచ్ విద్యార్థులు ఆల్ రౌండర్ ప్రతిభను చాటుకున్నారు. శ్రీ చైతన్య నారాయణగూడ జోన్‌లో లాలాపేట్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియంలో జోనల్ స్పోర్ట్స్ మీట్ ను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో నాచారం బ్రాంచ్ విద్యార్థులు ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏజీఎం మహ్మద్ నూర్ అలీ మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యా సంస్థలు విద్యతో పాటు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తుందని అన్నారు. విద్యార్థులకు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమన్నారు.అనంతరం క్రీడల్లో ప్రతిభను చాటుకు న్న విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికేట్లను అందించారు. కార్యక్రమంలో రీజినల్ ఇన్ ఛార్జ్ మల్లీకార్జున్ నాయుడు, జోనల్ కో..ఆర్డినేటర్స్, ప్రిన్సిపాల్స్, పీఈటీలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు

**-ఉప్పల్ తహసిల్దార్ వాణి రెడ్డి**



**నాచారం, మార్చి 11 ప్రభాతవార్త :** ఉప్పల్ తాసిల్దార్ వాణి రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మల్లాపూర్ డివిజన్‌లో ప్రభుత్వ భూమిగా పేర్కొంటు బోర్డులను ఏర్పాటు చేశారు. స్థానికుల ఫిర్యాదు మేరకు మల్లాపూర్ గ్రామంలోని సుభాష్‌నగర్‌లో ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 85 ప్రభుత్వ బోర్డు పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఆర్ఐ స్వర్ణలతా రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ వెంకన్న తధితరులు పాల్గొన్నారు.

## 13న ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

**ఉప్పల్, మార్చి 11 ప్రభాతవార్త :** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టిఎస్‌కెసి ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదిన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డా.కె.విజయ్‌కుమార్ తెలిపారు. ప్రాక్సాన్ కంపెనీలో అసెంబ్లింగ్ ఆపరేటర్ ఖాళీలకు ఉద్యోగాలు ఉన్నాయని, ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్, ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, పిజి చేసిన అభ్యర్థులు అర్హులని వెల్లడించారు. కళాశాల విద్యార్థులతోపాటు అర్హులైన ఇతర అభ్యర్థులు కూడా అధిక సంఖ్యలో హాజరుకావాలని సూచించారు. అభ్యర్థులు తమ బయోడేటాతోపాటు, అర్హత పత్రాలు, జిరాక్స్‌లు సమర్పించాలని సూచించారు. ప్రాంగణ నియామక ప్రక్రియలో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తామని, జాబ్ మేళా ఈనెల 13వ తేదిన ఉదయం పదిన్నర నుంచి మద్యాహ్నం 2.30 వరకు జరుగుతుందని తెలిపారు. 18 నుంచి 33 సంవత్సరాల వయస్సు ఉన్న వారు అర్హులని, ఇతర వివరాలకు 9014949542 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

## చిత్రాలే అవుట్ అధ్యక్షునిగా నగేష్



నగేష్ ను సన్మానిస్తున్న కాలనీవాసులు

**ఎల్.బి.నగర్, మార్చి 11 ప్రభాతవార్త:**
ఆర్కే పురం డివిజన్ కాలనీ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షునిగా పెండ్యాల నగేష్ ఎన్నికయ్యారు. చిత్రా లేఔట్ సంక్షేమ సంఘం ఎన్నికల్లో మరోసారి పెండ్యాల నగేష్ అధ్యక్షుడిగా గెలిపొందారు. ప్రధాన కార్యదర్శిగా గణేష్, కోశాధికారిగా మల్లికార్జున్ ఎన్నికయ్యారు.ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వఅధికారుల సహకారంతో కాలనీ సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానని నగేష్ తెలిపారు. గెలుపునకు సహకరించిన కాలనీవాసులకు కృతజ్ఞతలు తెలియచేసారు.

## ప్లంబర్‌ల సమస్యల పరిష్కారానికి కృషి

**- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**



ప్లంబర్‌లకు లేబర్ కార్డ్స్ అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, అరవింద్ రెడ్డి.

**వనస్థలిపురం. మార్చి. 11.ప్రభాతవార్త.**
ప్లంబర్స్ డే సందర్భంగా బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ వైదేహి నగర్‌లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ,బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అసోసియేషన్ వారికి లేబర్ కార్డ్స్ అందజేశారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో అనిల్ చౌదరి,మాధవ రం నర్సింహా రావు,సతీష్ కుమార్ గౌడ్,రవి ముదిరాజ్, రాఘ వేంద్రరావు, మనోజ్,కృష్ణ, శ్రీశైలం,రాజుగౌడ్,కళ్యాణ్ మరియు ప్లంబర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రసాద్,ఉపాదక్షులు శివప్ప మరియు పలువురు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైశ్య యూత్ అధ్యక్షుడిగా సముద్రాల దేవేందర్



సముద్రాల దేవేందర్ ను సన్మానిస్తున్న వరుణ్ గుప్తా

**ఎల్.బి.నగర్, మార్చి 11 ప్రభాతవార్త:** హైదరాబాద్ వైశ్య యూత్ అసోసియేషన్ ఎన్నికలలో అధ్యక్షునిగా సముద్రాల దేవేందర్ ఎన్నికయ్యారు. అధ్యక్షునిగా సముద్రాల దేవేందర్, ఉపాధ్యక్షులుగా ఎలగందుల నాగేందర్, సరాబు ఉదయ్ భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా డి .లక్ష్మణ్, కార్యదర్శులుగా సముద్రాల సంతోష్, సరబు వంశీ, వి.శివ, కోశాధికారిగా జిల్లెల వంశీ, ఉప కోశాధికారిగా కార్తీక్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీని సబ్యులను నాయకుడు బొగరపు వరుణ్ గుప్తా సన్మానించారు.

## ఎంబిబిఎస్ విద్యార్థులకు చేయూత అభినందనీయం : మంత్రి శ్రీధర్‌బాబు



ఎంబిబిఎస్ విద్యార్థులకు చెక్‌లు అందజేస్తున్న రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు, మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మేయర్ విజయలక్ష్మి తదితరులు

**ఉప్పల్, మార్చి 11 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గంలో నివసిస్తూ ఎంబిబిఎస్ చదువుతున్న విద్యార్థులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేయూత అందించడం అభినందనీయమని రాష్ట్ర ఐటిశాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన సుమారు 13 మంది ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థులకు చెక్‌లు అందజేశారు. ఈ సందర్బంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎంబిబిఎస్ చదువుకునే వారికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేయూత అందిస్తున్నారని, పేద విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## భవన్స్ కళాశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



**నేరేడ్ మెట్ మార్చి 11,ప్రభాతవార్త.**
భవన్స్ వివేకానంద కాలేజ్ ఆఫ్ సైన్స్, హ్యూమానిటీస్ అండ్ కామర్స్ గ్రాడ్యుయేటింగ్ బ్యాచ్ కోసం హృదయపూర్వక వీడ్కోల కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపల్ జి ఎస్ ఆర్ కె చౌదరి అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన "సఫరనామా జిందగీ ఏక్ సఫర్" పలువురిని ఆకట్టుకుంది.అనంతరం ప్రిన్సిపల్ డాక్టర్ జి. ఎస్. వి. ఆర్. కె. చౌదరి మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలలోనే అన్ని రంగాలపై అవగాహన పెంచుకొని జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో అర్హత కలిగిన విద్యార్థులు తమ ప్రత్యేక ప్రతిభను మరియు సామర్థ్యాలను ప్రదర్శించడానికి వివిధ రౌండ్లలో పోటీ పడ్డారు. ఈ పోటీ వ్యక్తిగత వ్యక్తీకరణకు ఒక వేదికను అందించడం జరిగిందన్నారు. విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు, సంగీత పారాయణాలు రంగస్థల ప్రదర్శనలు అందరికీ నచ్చాయి. విద్యావేత్తలు, పరిశోధనలు, ప్రచురణలు మరియు పాఠ్యప్రణాళిక మరియు సహపాఠ్యప్రణాళిక సాధనలలో అసాధారణమైన విజయాలు సాధించినందుకు విద్యార్థులను గుర్తించి, ప్రఖ్యాత నవరత్న అవార్డులు దృష్టిని ఆకర్షించాయి. అత్యంత ప్రాచుర్యం పొందిన "ఉత్తమ అవుట్గోయింగ్ స్టూడెంట్" అవార్డును ప్రసాద్ కు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యుపిహెచ్‌సి సెంటర్లను సందర్శించిన కార్పొరేటర్



**వనస్థలిపురం మార్చి. 11.ప్రభాతవార్త.**
బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ బస్తి హాస్పిటల్ మరియు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ( యుపిహెచ్‌సి) హాస్పిటల్లో డ్యూటీ నర్సులే వైద్యం చేస్తున్నారని రోగులు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్‌ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి దృష్టికి తీసుకురావడంతో స్పందించిన కార్పొరేటర్ మంగళవా రం బస్తీ హాస్పిటల్ మరియు యుపిహెచ్‌సి సెంటర్లను సందర్శించారు. హాస్పటల్లో డాక్టర్ లేక 2 నెలలు అవుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలే దని, హాస్పిటల్ కి వచ్చే రోగులకు డ్యూటీ నర్సులు వైద్యం ఎలా నిర్వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేయ డం జరిగింది వెంటనే సంబంధిత డిస్టిక్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ (డిఎంహెచ్‌ఒ) మరియు మెడికల్ ఆఫీసర్ (ఎంఒ) తో మాట్లాడడం జరిగింది అతి త్వరలోనే డాక్టర్ల ను నియమించే విధంగా చర్యలు తీసుకుంటామని సం బంధిత అధికారులు తెలియజేశారు.

## పవర్ బోరు మరమ్మతులకు కృషి



**మల్కాజిగిరి మార్చి11,ప్రభాతవార్త :**
గౌతమ్ నగర్ డివిజన్లోని అన్ని కాలనీలలో వేసవి కాలం లో నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటున్నామని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్ పేర్కొన్నారు. మల్కాజిగిరి శాసనసభ్యులు మరి రాజశేఖ ర్ రెడ్డి మరియు గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవుల ఆదేశాల మేరకు మంగళవారం ఆయన డివిజన్ పరిధిలోని ఈస్ట్ ఇందిరా నెహ్రు నగర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ లో రెండు బోర్లు పాడైపోయాయని దానివల్ల కాలనీ లో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని కాలనీవాసులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన రాము యాదవ్ తన సొంత నిధులతో పవర్ బోరు మర మతులకు చర్యలు చేపడతారని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో నాయకులు వెంకన్న, భైరు అనిల్, కాటం రాజు, క్యాటరింగ్ శ్రీనివాస్, చిట్టిబాబు పాల్గొన్నారు

## ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

**- కార్పొరేటర్ సలాం షాహిద్**



రోడ్డు నిర్మాణం పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సలాం షాహిద్ తదితరులు

**మలక్ పేట ,మార్చి 11, ప్రభాతవార్త:**
ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమ స్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని చావుని డివిజన్ కార్పొరేటర్ సలాం షాహిద్ పేర్కొన్నారు. డివిజన్‌లోని నాదే అలీ బేగ్ ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణం పనులను సంబంధిత అధికా రులు, సిబ్బంది తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చావుని డివిజన్ లో ఇప్పటివరకు పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని అధికారులకు ఆదేశించారు. డివిజన్‌లో ప్రతినిత్యం వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటిస్తూ స్థానిక ప్రజలు సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు.

## ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ గోపాల్‌కు నగదు పురస్కారం అందజేత



మలక్ పేట ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గోపాల్ కు నగదు పురస్కారాలు అందజేస్తున్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి తదితరులు

**మలక్ పేట ,మార్చి 11, ప్రభాతవార్త :** మలక్ పేట ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ గోపాల్‌కు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి నగదు పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ 2017లో మెదక్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వ హిస్తున్న సమయంలో నాలుగు కిలోల ఆల్ఫా జోలంను సిజ్ చేయడం జరిగిందని, ఈ కేసులో నిందితులకు మెదక్ సెషన్స్ కోర్టు పది సంవత్సరాల జైలు శిక్ష, ఒక లక్ష రూపాయల జరిమానా విధించడం జరిగిందని వివరించారు. సమర్థవంతంగా విధులు నిర్వహించడంతో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ నగదు పురస్కారాన్ని అందజేయడం జరిగిందని తెలియ జేశారు.కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత సాంస్కృతిక శిబిరంలో విద్యార్థిని శిరీష ప్రతిభ



**నేరేడ్ మెట్, మార్చి 11, ప్రభాతవార్త :** జాతీయ సమైక్యత శిబిరంలో మల్కాజ్గిరి విద్యార్థిని శిరీష ప్రతిభ చూపారు.ఒరిస్సా లోని బరంపూర్ లో నిర్వహించిన జాతీయ సమైక్యత శిబిరంలో మల్కాజ్గిరి డిగ్రీ కళాశాల విద్యార్థిని ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌గా శిరీష చక్కని ప్రతిభతో ప్రథమ బహుమతి పొందారు.ఈనెల 3 నుంచి 9 వరకు ఒరిస్సాలో బరంపూర్ యూనివర్సిటీ వేదికగా ఎల్ ఎస్ ఎస్ క్యాంపులో వివిధ రాష్ట్రాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ మల్కాజ్గిరి విద్యార్థిని శిరీషతోపాటు ఆరుగురు విద్యార్థుల బృందం రాష్టం తరఫున శిబిరంలో భాగస్వాములయ్యారు తెలంగాణ సాంస్కృతిని చాటుతూ బోనాలు బతుకమ్మ పోతురాజుల నృత్యాలు విన్యాసాలను ప్రదర్శించారు .సాంస్కృతిక విభాగంలో ప్రథమ బహుమతి సాధించారు .ఈ సందర్భంగా మల్కాజ్గిరి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బండి రాజు శిరీషను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అడవి రాజు, అధ్యాపకులు శిరీషను అభినందించారు.